ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No. 15989 ఉదయం ★ Telephones: 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 226

విజయవాడ, ఫిబ్రవరి 18, 1975 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

121829



ప్రపంచ తెలుగు మహాసభల సహాయార్థం
తెలుగు సినీ ఆర్టిస్టు అసోసియేషన్, చెన్నపురి సమర్పించు
సాంస్కృతిక కదంబ కార్యక్రమాలు
విజయవాడ
మునిసిపల్ స్టేడియం గ్రౌండ్స్‌లో
ఈ రోజు సాయంకాలం గం॥ 6-30 లకు
ప్రవేశం : రు. 100/-, రు. 50/-, రు. 25/-, రు. 15/-
అడ్వాన్సు బుకింగ్: ఉ॥ 8-00 గం॥లనుండి స్టేడియం గ్రౌండ్సువద్ద.

పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు బిల్లు

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో పరిశీలన: ఉభయసభలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— ఆర్థికసంబంధమైనవేరాల విరోధాలకతీతమైనవిధంగా ప్రభుత్వం మరింత తీవ్రతరం చేయగలదని, ద్రవ్యోల్బణం నివారణకు కూడా కృతనిశ్చయంతో కృషి కొనసాగగలదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో పేర్కొన్నారు.

లోగడ గైకొన్న ఆర్థికచర్యలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు, రాష్ట్రపతి సంతృప్తి వ్యక్తపరచారు

పట్టణాలలో ఆస్తులపై పరిమితి విధింపుకు సంబంధించిన బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశం పరిశీలించగలదని అన్నారు.

ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేయడంలోను దాపరికి ఒక అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంలోను ఈ సంవత్సరం ఇవ్వబడు కీలకమైనదిగా పరిగణించబడగలదని రాష్ట్రపతి అన్నారు

పాకిస్తాన్‌చే అయుధాల సేకరణ ఉపఖండంలో సుస్థిర శాంతిస్థాపన కృషికి అవరోధంగా వుండగలదని అన్నారు. ఉపఖండంలో సాధారణ పరిస్థితి పునరుద్ధరణ కృషికి హానికలిగించే ఎట్టి చర్యలను అమెరికా గైకొనరాదనే అభిప్రాయాన్ని రాష్ట్రపతి వ్యక్తపరచారు.

ఆర్థికరంగంలో పరిస్థితి

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ ఆర్థిక రంగంలో అభివృద్ధికరమైన వాతావరణం నెలకొంటున్నదని, ద్రవ్యోల్బణం అరికట్టడానికి ప్రభుత్వం గైకొన్న చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం ప్రారంభించాయని అన్నారు.

సెంట్రల్ హాలులో పార్లమెంట్ ఉభయ సభలను రాష్ట్రపతి ప్రారంభిస్తూ ద్రవ్యోల్బణం వత్తిడి బలహీనపడినదనీ, నిత్యావసర వస్తువుల సరఫరాలో పరిస్థితి మెరుగైనదనీ అన్నారు.

రబీ ఎంత బాగున్నదనే అభిప్రాయాన్ని రాష్ట్రపతి వెల్లడించారు.

ఎగుమతి రంగంలోని పరిశ్రమలు గణనీయంగా ఉత్పత్తిని పెంచాయని, విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి మెరుగయిందని, బొగ్గు ఉక్కు ఉత్పత్తి పెరిగిందనీ అన్నారు.

ఆర్థికపరమైన నేరాలు చేసేవారిపై చర్యలు త్వరితరం చేయగలమని అన్నారు.

1975-76 వార్షిక ప్రణాళిక

1975-76 వార్షిక ప్రణాళికలో ఆర్థిక సుస్థిరతవల్ల హెచ్చు ఆదాయాన్ని ప్రదర్శించగలదని, వ్యవసాయం, ఇరిగేషన్, పరుపులు విద్యుచ్ఛక్తి, ఉక్కు, బొగ్గు, పెట్రోల్ మున్నగు కీలక రంగాలలో పెట్టబడిని పెంచగలదని అన్నారు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ నాయకులతో జరిపిన చర్చలు సత్ఫలితాలను ఇచ్చాయనీ, ఈ విషయంలో త్వరలో ప్రభుత్వం ఒక ప్రకటన చేయగలదని అన్నారు.

"భారతజాతిలో భాగంగా జమ్మూ-కాశ్మీర్ ప్రజలు త్వరితగతిని ప్రగతిని సాధించగలరని మేము ఆశిస్తున్నాము' అని అన్నారు.

శ్రీలంకతో ఇండియా సంబంధాలు బలపడినవని అన్నారు.

పాకిస్తాన్, ఇండియాల మధ్య సాధారణ సంబంధాల పునరుద్ధరణ కృషి చురుకుగా సాగకపోయినా, నిరుత్సాహ పూరితంగా లేదని అన్నారు.

తంతి తపాల పదుపాయాల పునరుద్ధరణ, ప్రయాణాలపై ఆంక్షల తొలగింపుకు ఒప్పందాలు కుదిరినవని అన్నారు.

విభేదాలను ఉభయ దేశాలు సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని, అయుధాల సేకరణ నిరుపయోగమైనదని పాకిస్తాన్ గుర్తించాలని అన్నారు.

ఇండియా, రష్యాల సహకారం

ఇండియా, రష్యాల మధ్య అన్నిరంగాలలోను సహకారం పెంపొందుతున్నదని రాష్ట్రపతి వివరించారు.

హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని శాంతిమండలంగా చేయాలనే కృషిని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలుకూడా బలపరుస్తున్నాయని రాష్ట్రపతి అన్నారు.

అయిదవ పంచవర్ష ప్రణాళిక

అయిదవ పంచవర్ష ప్రణాళిక మౌలిక వ్యూహంలో మార్పులేదని, అయితే దేశంలను విదేశాలలో ఆర్థిక రంగంలో వచ్చిన అసాధారణ పరిణామాల దృష్ట్యా ప్రణాళిక ముసాయిదాలో కొన్ని సర్దుబాట్లు చేయవలసి వచ్చిందని అన్నారు.

పెట్రోల్ గనుల అభివృద్ధి

అత్యవసర ప్రాతిపదికపై పెట్రోల్ గనుల అభివృద్ధికి చర్యలు గైకొనగలమని రాష్ట్రపతి పేర్కొన్నారు

ఆటుక కిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించగలమని రాష్ట్రపతి వివరించారు.

అవినీతి నిర్మూలన కృషి

"లోక్‌పాల్, లోకాయుక్త" బిల్లును రాష్ట్రపతి ప్రస్తావించి ఈ బిల్లులను ఈ సంవత్సరంలో ఆమోదం ఇవ్వాలని ప్రభుత్వం ఆసక్తితో వున్నదని అన్నారు.

రాజకీయ రంగంలోను, పరిపాలనలోను అవినీతి నిర్మూలనకు ఇది చట్టబద్ధమైన వ్యవస్థను నిర్మించడానికి దోహదం చేస్తుందని అన్నారు.

ఎన్నికల సంస్కరణలు

ఎన్నికల చట్టంలో మార్పులను గురించి ప్రభుత్వం త్వరలో రాజకీయపక్షాల నాయకులతో చర్చలు జరపగలదని రాష్ట్రపతి అన్నారు

విద్యుచ్ఛక్తి

1975-76 లో మరొక 30 లక్షల కిలోవాట్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని రాష్ట్రపతి అన్నారు

బొంబాయిహై 1976 లో ప్రథమదశ పెట్రోలు ఉత్పత్తిని ప్రారంభించ పంకల్పించినట్లు రాష్ట్రపతి వివరించారు. అతడు వాతనాలగేళ్ళలో ఆ ప్రాంతంలో పెట్రోల్ ఉత్పత్తి కోటి టన్నులవరకు పెరగగలదని అన్నారు



రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణ: కొన్ని ప్రతిపక్షాలచే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— కమ్యూనిస్టు డి ఎం.కె., అన్నా డి ఎం కె మినహా మిగిలిన ప్రతిపక్షాల సభ్యులు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రసంగాన్ని బహిష్కరించారు

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రసంగాన్ని ప్రారంభించగానే బారీయలు లోక్‌దళ్ సభ్యుడు శ్రీ జ్ఞానేశ్వరీ మిశ్రా లేచి "ఈ ప్రభుత్వం" సిద్ధం చేసిన ప్రసంగాన్ని రాష్ట్రపతి చదవరాదని పిరసన తెలిపారు. బి ఎల్. డి సభ్యులలో శ్రీ మిశ్రా మాత్రమే సంయుక్త సమావేశానికి హాజరయ్యారు. ఆయన రాష్ట్రపతి ప్రసంగం ఎట్ల పిరసన తెలిపి, వాకౌట్ చేశారు

ఉప ఎన్నిక జరిగే తరుణంలో రాష్ట్రపతి అస్సాంలో బరాపేట్ నియోజకవర్గం సందర్శించడం ద్వారా అనుచితంగా వ్యవహరించడానికి తాము రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరిస్తున్నామని జనసంఘం అధ్యక్షులు శ్రీ అద్వాని వివరించారు.

అధిక ధరలు సమస్తిపూర్ బాంబు పేలుడు సంఘటనలతోసహా ఇతర అంశాల దృష్ట్యా తాము రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించినట్టు సి.పి.ఎం. ప్రకటించింది.

జమాఅతీదు సంఘటనలో ఢిల్లీ ఇమామ్‌ను అరెస్టు చేసినందుకు నిరసనగా తాము రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించామని ముస్లిం లీగ్ ప్రకటించింది

ఢిల్లీ ఇమామ్‌ను విడుదల చేయాలని, జమాఅతీదు సంఘటనలపై దర్యాప్తు జరపాలని అప్పుడే ప్రశాంత పరిస్థితి నెలకొనగలదని ముస్లింలీగ్ ప్రెసిడెంట్ ఇబ్రహీం సులేమాన్ సైతుల్ అన్నారు.

శ్రీ జ్ఞానేశ్వర్ మిశ్రా వాకౌట్ చేస్తున్నప్పుడు హాస్య దోరణిలో ఒక కాంగ్రెస్ సభ్యుడు ఆయన వద్దకు వెళ్ళి వెనుక నుంచి ఆయనను బయటికి నెట్టుతున్నట్లు చేశారు.

రాయపూర్‌లో కర్ఫ్యూ

రాయపూర్, ఫిబ్రవరి 17— బంద్ అనుకూలురు, వ్యతిరేకుల మధ్య ఘర్షణల కారణంగా, నేటి రాత్రి రాయపూర్ పట్టణంలో కర్ఫ్యూ విధించారు.

ఘర్షణలను దిగిన గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేసి బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. లాఠీచార్జిలో ఎలుపురు గాయపడ్డారు. పోలవిను పార్టీ జాతీయ సభ్యుడు శ్రీ పురుషోత్తం లాల్‌ను అరెస్టుచేశారు.

దాన్యం ప్రొక్యూర్‌మెంట్ ఉత్తర్వుకు నిరసనగా బంద్‌కు జిల్లా ఘేరావ్ సంఘం పిలుపు ఇచ్చింది.

(తొలివార్తలు రెండవ పేజీలో)

పెసిడెంట్ దావూద్ వచ్చేనెల ఇండియా పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— ఆఫ్ఘనిస్తాన్ ప్రెసిడెంట్ దావూద్ వచ్చేనెల ఇండియాలో పర్యటిస్తారు.

ఇండియా ఆహ్వానంపై ఆయన పర్యటన జరుగుతుంది. అయితే తేదీ నిర్ణయం ఇంకా జరుగలేదు

పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులలో ఏర్పడిన పరిస్థితికి ఆయన ఎట్టి సంబంధం లేదని అభిజ్ఞవర్గాలు స్పష్టం చేసినాయి

ఆ రెండు దేశాల సరిహద్దులలో ఉద్రిక్తత కలదిన సంవత్సరం కూడావుంది. ఈ విషయంలో ఇండియావైఖరి సుస్పష్టంగానే వుంది.

వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో మిశ్రమ మంత్రివర్గం రద్దు

ఇస్లామాబాద్‌చే ప్రభుత్వాధికారం స్వాధీనం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 17— వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో ఇనయతుల్లాఖాన్ నాయకత్వంగల మిశ్రమ మంత్రివర్గాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం నేడు రద్దుచేసి, ఇస్లామాబాద్‌నుంచి ప్రత్యక్ష పాలన విధించింది.

ఖాన్ అబ్దుల్ ఖయూమ్‌ఖాన్ ముస్లింలీగ్, మైనారిటీ ఎక్కువైన ఖుటో పీపుల్స్ పార్టీ కలసి వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరిచాయి

ప్రత్యక్షంగా కేంద్ర పరిపాలనను విధిస్తున్నట్టు రేడియో పాకిస్తాన్ ప్రకటిస్తూ కేంద్రం తరిపున సరిహద్దు రాష్ట్రం గవర్నర్ షేర్ ఘవాస్ ఖాన్ అధికారాలను స్వీకరించినట్టు తెలియచేసింది.

వాయవ్య సరిహద్దు రాష్ట్రం హోం మంత్రి హయత్ మహమ్మద్ ఖాన్ షెర్పావో బాంబు పేలుడులో మరణించిన వెంటనే ప్రతిపక్షం అయిన నేషనల్ అవామీ పార్టీ సభ్యులను మూకుమ్మడిగా అరెస్టులు చేసి ఆ పార్టీ ఆస్తులను స్వాధీనంచేసుకున్న అనంతరం పాకిస్తాన్ ప్రభుత్వం వాయవ్య సరిహద్దు రాష్ట్రంలోని మిశ్రమ మంత్రివర్గాన్ని రద్దుచేసి కేంద్ర పరిపాలనను విధించింది.

ఇది కేవలం తాత్కాలికమైన చర్య అనీ, అత్యవసర పరిస్థితివల్ల ఈ చర్య గైకొనవలసివచ్చిందనీ రేడియో పాకిస్తాన్ పలికింది.

మంత్రివర్గాన్ని రద్దుచేయడాన్ని సమర్థిస్తూ రేడియో పాకిస్తాన్, భారత ఉపఖండంలో ఈ చర్య అసాధారణమైనదేమీ కాదని పేర్కొన్నది.

భారతదేశంలోని రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించడాన్ని రేడియో పాకిస్తాన్ పేర్కొంటూ, భారతదేశపు జనాలలో పగం మండికైనా రాష్ట్రపతి పాలనలో వున్నారని తెలియచేసింది.

విచ్ఛిన్నకర శక్తులను ఏరిపారవేయడానికి ఈ చర్య గైకొన్నట్టు పాకిస్తాన్ హోంమంత్రి అబ్దుల్ ఖయూమ్‌ఖాన్ నేడు పెషావర్‌లో విలేకరులతో చెప్పారని న్యూఢిల్లీనుంచి యు. ఎన్. ఐ. వార్తాసంస్థ తెలుపుతున్నది.

పాలక పక్షం ఓటమి

కరాచీ, ఫిబ్రవరి 17— సింధు రాష్ట్రం అసెంబ్లీకి జరిగిన ప్రత్యేక ఎన్నికలో ప్రధాని భుట్టో పాలక పక్షానికి ఎదురు ఎదురాయెం లభించింది.

ప్రతిపక్షాల అభ్యర్థి మహ్మద్ ఉస్మాన్ పీపుల్స్ పార్టీ అభ్యర్థి లతీఫ్ అన్సారీని హైదరాబాద్ సిటీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలో ఓడించారు

హరియానా మంత్రివర్గం శాఖలలో మార్పులు

చండీఘర్, ఫిబ్రవరి 17— హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ తమ మంత్రివర్గంలో సీనియర్ సహచరుడు శ్రీ భజన్‌లాల్‌కు ఇప్పటివరకు వున్న ప్రధానమైన శాఖనను తొలగించి, అంగా ముఖ్యంకాని సాంఘిక సందేశం, బలహీనవర్గాల సందేశం శాఖలను అప్పగించారు.

అంతర్జాతీయ కుట్రవల్ల దేశంలో పేదరికం

పూరి శంకరాచార్య వ్యాఖ్య

బొంబాయి, ఫిబ్రవరి 17 — దేశంలో సహజవనరులకు కొరతకంటె, కష్టపడి పనిచేయడానికి ప్రజలు ముందుకు రాకపోవడంకంటె అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న కుట్రవలనగానే ఇండియాలో పేదరికం ఏర్పడడానికి కారణమని పూరి శంకరాచార్య నేడు ఉద్ఘాటించారు.

అయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ కుట్రలో భాగంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలనుంచి హిందువులను గెంటివేయడం జరుగుతున్నదని అన్నారు.

భారత ప్రభుత్వం ఎల్లప్పుడు ఇతర దేశాల శరణార్థులకు ఆశ్రయం కల్పించడానికి సిద్ధంగా వున్నదని. అయితే బంగ్లాదేశ్‌లో సహా వివిధ దేశాల నుంచి గెంటివెయబడుతున్న హిందువుల అవసరాలను పరిశీలించడంలో ప్రభుత్వం విఫలమవుతున్నదని కూడా శంకరాచార్య పేర్కొన్నారు.

ఇండియాలో 1973-74 స్థాయిలో అడ్వర్‌టైజ్‌మెంట్లపై సాలుకు 121 కోట్ల ఖర్చు అవుతున్నదని అంచనా వేసినట్టు న్యూఢిల్లీ వార్త.

డాక్టర్ మెహతాబ్

అసెంబ్లీనుంచి రాజీనామా

భువనేశ్వర్, ఫిబ్రవరి 17 — ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ అసెంబ్లీసభ్యత్వానికి మాత్రమే కాక, శాసనసభ లోక్‌దళ్‌నుంచి కూడా రాజీనామా చేయడానికి విశ్వసించుకున్నట్టు నేడు ప్రకటించారు.

పార్లమెంటరీ రాజకీయాలలో విశ్వాసాన్ని తాను పూర్తిగా కోల్పోయినట్లు డాక్టర్ మెహతాబ్ తెలియజేశారు.

తన నిర్ణయాన్ని తెలియజేస్తూ శ్రీ విజూ పట్నాయక్‌కు పంపిన లేఖను కూడా డాక్టర్ మెహతాబ్ విడుదలచేశారు. ఇటీవల కటక్‌లో జరిగిన సమావేశంలో ఏర్పాటైన ఒరిస్సా జన సంఘర్ష సమితికి డాక్టర్ మెహతాబ్ అధ్యక్షుడుగా వున్నారు.

అసెంబ్లీనుంచి, పార్టీనుంచి దూరంగా వున్నప్పుడే తాను ప్రజలకు ఇలాంటి సేవ చేయగలనని భావిస్తున్నట్టు డాక్టర్ మెహతాబ్ తన లేఖలో పేర్కొన్నారు దేశంలో సంపూర్ణ పరివర్తన నాదించడానికి పోరాటం సాగించే నిమిత్తం ప్రజలను చైతన్యవంతులను చేయడంలో సమగ్ర పాత్ర కలిగివుండేలా తాను తీసుకొన్నట్టు డాక్టర్ మెహతాబ్ ప్రకటించారు

బి ఎల్ డి నుంచి రాష్ట్రశాసన సభనుంచి నిష్క్రమించడానికి తాను తీసుకొన్న నిర్ణయం ఉరుగులేదని అయన ఉద్ఘాటించారు.

మాచెర్లవద్ద లారీప్రమాదం: ఆర్గురి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17— రెండు సిమెంట్ లారీలు మాచెర్లనుంచి శ్రీశైల ప్రాజెక్టు వైపుకు తీసుకొనివెడుతున్న లారీ ఒకటి ఎడమవైపుకు ఒరిగిపోగా ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందినట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వర్తమానంవల్ల తెలుస్తున్నది

ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగావుంది లెమ్మిది మందికి గాయాలు తగిలాయి

ఆ లారీ మాచర్లనుంచి 65 కిలోమీటర్ల దూరంలో ఒక రాయిని డీకొన్నది.

లారీలో డ్రైవరు, క్లీనర్‌లోపాటు 20 మంది వున్నారు.

మరణించిన వారిలో ఇమ్మిశెట్టి ముత్తయ్య (60) మందు రామస్వామి రాజు (35), రత్నాకరం వెంకంరాజు (40) పి. మల్లయ్య (31), గుంటూరి వెంకటరెడ్డి (60), వెంకటేశ్వర్లు వున్నారు

పార్లమెంటు సభ్యుడు శ్రీ దేవేన్ మహతో మృతి

కలకత్తా, ఫిబ్రవరి 17— లోక్‌సభ సభ్యుడు శ్రీ దేవేన్ మహతో, నేటి మధ్యాహ్నం మరణించారు. అయన పురులియా నియోజక వర్గంనుంచి లోకసభకు ఎన్నికయ్యారు.

అయన వయస్సు 58 సంవత్సరాలు.

శ్రీ మహతో ప్రముఖ కాంగ్రెసువాది. చిన్నవయసులోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని పెక్కుసార్లు జైలుకు వెళ్ళారు

శ్రీ ఎల్.ఎన్. మిశ్రాకు స్మారక చిహ్నం

కాంగ్రెసు పార్లమెంటరీపార్టి నిర్ణయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 17 — సమస్తీపూర్‌లో కడచినవారం బాంబు పేలుడులో మరణించిన రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు సముచితమైన జాతీయ స్మారక చిహ్నం నెలకొల్పాలని కాంగ్రెసు పార్లమెంటరీపార్టి నిర్ణయించింది.

నిన్న జరిగిన సమావేశంలో, 200 మంది ఎం. పీలు సంతకం చేసిన వినతిపత్రాన్ని పార్లమెంటరీ పార్టి ఉప నాయకుడు శ్రీ వి. వి. రాజు చదవగా, సమావేశం అమోదించింది

పార్లమెంటు సభ్యుల నుంచి ప్రజాస్వామ్య రక్షణకు ప్రాణాలు అర్పించిన మృతవీరులలో శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ప్రథములని వినతిపత్రంలో అభివర్ణించారు.

రమిళనాడులోని తేయాకు తోటల యజమానులకు కార్మికులకు మధ్య కుదిరిన కొత్త ఒప్పందం ప్రకారం అయిదువేల మంది సూపర్ వైజర్లతోసహా దాదాపు లక్షన్నర మంది కార్మికులకు ప్రయోజనాలు కలగనున్నట్టు అయింతూరు వార్త

విశాఖ జిల్లాలో నిధుల వ్యయంపై వివాదానికి స్వస్తి

ఎం.పి. తో పాటు ఏడుగురు లెజిస్లేటర్ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 17— సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ నాగి సీతారామరాజులమధ్య జరుగుతున్న వివాదానికి స్వస్తి చెప్పవలసిందిగా విశాఖపట్నం జిల్లాకు చెందిన ఎనుగురు లెజిస్లేటర్లు, ఒక పార్లమెంటు సభ్యుడు నేడు ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

జిల్లాలో హరిజనులకు కేటాయించిన నిధులను వ్యయంచేయకుండా పుంచివేయడంపై, వాస్తవాలను వెలుగులకి తీసుకురావడంలో మంత్రి తమ బాధ్యతను సరిగానే నిర్వర్తించారని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు

బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను జిల్లాలో అమలు జరపడంలో ఏ సంస్థ ఎవరంగా అయినా లోపం జరిగినట్లయితే, ఆ విషయాన్ని ప్రస్తావించవలసిన బాధ్యత మంత్రికి వున్నదని వీరు స్పష్టంచేశారు.

అంతేకాక ఏ విధానాలు అమలుజరుగుతున్నవో లేదో చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద మంత్రిమీద వున్నదని కూడా వారు అన్నారు హరిజనులకుదేశీయ నిధులను వినియోగించడంలో వైఫల్యం జిల్లా పరిషత్తు పొరపాటులేక మంత్రి వాస్తవాలను బహిర్గతం చేయడం నేరమాయని వారు తమ ప్రకటనలో ఎత్తిచూపారు.

ఇందుకు సంబంధించిన వారు మరింత హుందాగా వ్యవహరించి, వివాదానికి స్వస్తి చెప్పాలని హరిజనులు ఇతర బలహీనవర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం నిర్దేశించిన విధానాలు అదేశాలను హృదయపూర్వకంగా అమలుజరపడానికి కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రకటనపై సంతకాలు చేసినవారు. శ్రీ ఎస్ ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు (ఎం. పి.). శ్రీ ఎం ఎ. రెడ్డి (ఎం. ఎల్. సి). శ్రీ టి. చిట్టినాయుడు డాక్టర్ ఎం. ఆర్. డీన్. ఎ అప్పన్నదొర, పి సాంబశివరాజు సి ఇ మోరిసి. డాక్టర్ బి. కళావతి

పాట్నా రేడియోవద్ద 19 న ప్రదర్శనలు

నివారణకు ప్రభుత్వం చర్యలు

పాట్నా ఫిబ్రవరి 17— విద్యార్థులు, కార్యాచరణ సంఘం కార్యకర్తలు ఇక్కడ ఆలిండియా రేడియో సెంటర్ ఎదుట 19వ తేదీన పిరసన ప్రదర్శనలు జరపడానికి నిశ్చయించినదృష్ట్యా రాష్ట్రమంతటా 144వ నిషేధం విధించారు

రేడియో స్టేషన్‌కు దారితీసే అన్ని రోడ్లను మూసివేశారు.

19 వ తేదీన జరిగే ప్రజాప్రదర్శన రాజ్యాంగంలోని నిషేధం చేసిన సూత్రాలు నిలవల ప్రాతిపదికపై శాంతియుతంగా ఎద్దులద్వారా పూర్తి విప్లవం తీసుకొనిరావాలన్న విద్యార్థులు, యువకుల దృఢ నిర్ణయాన్ని ప్రతిబింబిస్తుందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తెలిపారు

ప్రతిపక్ష నాయకులు జయప్రకాశ్‌తో చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 17— బిహార్ ఉద్యమాన్ని మరింత తీవ్రం చేయవలసిన అవసరంపై సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌తో మార్క్సిస్టు పార్టీతోసహా వామపక్ష నాయకులు సంప్రతింపులు జరిపారు.

సమస్తిపూర్ సంఘటనపై పార్లమెంటరీ దర్యాప్తు

జనసంఘం, పాత కాంగ్రెసు సభ్యుల తీర్మానాలకు లోకసభ స్పీకర్ అనుమతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 17— లోకసభ, కార్యక్రమాలకు అవరోధం కల్పించాలని కొందరు ప్రతిపక్ష సభ్యులు నేడు విఫల యత్నం చేశారు.

పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి చేసిన ప్రసంగం పాఠాన్ని లోకసభ కార్యదర్శి లోకసభకు సమర్పించినప్పుడు శ్రీ మధులిమాయె పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి ప్రయత్నించారు

పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి స్పీకర్ శ్రీ థిల్లాన్ శ్రీ మధులిమాయెకి అనుమతి నిరాకరించారు. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ ప్రారంభమైనప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను తీసుకురావచ్చునని స్పీకర్ సూచించారు

శ్రీ థిల్లాన్ సంప్రతింపు తీర్మానాలను మాట్లాడడం ప్రారంభించారు. శ్రీ మధులిమాయె, ఇతర సోషలిస్టు సభ్యులు కేరళ, అరుపులలో థిల్లాన్ ప్రసంగం వినిపించలేదు.

తొలిదశలో పాత కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్ ఎన్. మిశ్రా శ్రీ మధులిమాయేను సమర్థించి నప్పటికీ తదుపరి శ్రీ మధులిమాయేను విరమించాలని సంతాప తీర్మానాలను గురించి స్పీకర్ ప్రసంగిస్తున్నప్పుడు అవాంతరణాటికి భంగకరంగా వ్యవహరించరాదని శ్రీ మిశ్రా విరసించారు.

సమస్తిపూర్ బాంబు పేలుడు సంఘటనపై పార్లమెంటరీ దర్యాప్తు సంఘాన్ని నియమించాలనే జనసంఘం తీర్మానాన్ని చర్చకు లోకసభ స్పీకర్ అనుమతించారు.

చర్చ లేదీని విస్తరించలేదు. ఇదే అంశంపై పాతకాంగ్రెసు సభ్యులు సమర్పించిన తీర్మానానికి కూడా అనుమతి లభించింది.

హైకోఫ్యాబ్రిక్స్

హైదరాబాదు కేంద్రచేనేత సహకారసంఘ రజతోత్సవాలమాసం మరియు పెండ్లిండకు, పండుగలకు శుభకార్యాల సందర్భంగా

ది.18-2-1975 నుండి 25-2-1975 వరకు

(ది. 23-2-1975 ఆదివారం మినహాయించి)

10% ప్రభుత్వ ప్రత్యేక రిబేటు

మా అన్ని హైకోఫ్యాబ్రిక్స్ విక్రయశాలలలోమాత్రమే ఇవ్వబడుచున్నది.

ఈ స్వర్ణావకాశము వినియోగించుకొనుటకు మీకు

మా సాదర స్వాగతం

2-4-437 రాంగోపాల్‌పేట సికింద్రాబాద్ - 8/81, స్టేషన్ రోడ్. వరంగల్‌లో ప్రత్యేక తగ్గింపు కౌంటర్లలో 20% నుండి 50% వరకు తగ్గింపులోపాటు 10% రిబేటు కూడా ఇవ్వబడును

బి. శ్రీరాములు, చైర్మన్.

హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్.

నారాయణగూడ హైద్రాబాదు-29 (ఆం ప్ర)

యు.జి.సి. స్కేల్స్ అమలుకై ఐదేళ్లపాటు కేంద్రం సహాయం

కాశ్మీర్ సమస్యపై ప్రధాని సహచరులతో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— ఈ నెలలో కాశ్మీర్‌లో జరిగే అధికారం బదిలీకి సంబంధించిన అంశాలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఇతర మంత్రివర్గ సభ్యులతోను సంప్రతింపులు జరిపారు

సంప్రతింపులు పూర్తికాలేదు. తిరిగి రేపు జరుగుతాయి

ఢిల్లీలో హానోయ్ విప్లవప్రభుత్వంఆఫీసు

త్వరలో ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— హానోయ్ విప్లవ ప్రభుత్వం కార్యాలయాన్ని ఢిల్లీలో నెలకొల్పే విషయంపై హానోయ్ ప్రభుత్వం వస్తున్నట్లు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గ్రేడులను అమలుచేయడానికి రాష్ట్రాలు అంగీకరిస్తే ఐదవ ప్రణాళికాంతం వరకు ఆర్థిక సహాయం చేయడానికి కేంద్రం సిద్ధంగా వున్నది

పంజాబ్, హరియానాలకు చెందిన జాతీయ అధ్యాపకుల పోరాటం చెందిన ప్రతినిధివర్గానికి కేంద్ర విద్యామంత్రి, ఈ మేరకు హామీ యిచ్చినట్టు తెలుస్తున్నది.

యు జి సి గ్రేడులను వెంటనే అమలు జరపాలని ప్రతినిధివర్గం విద్యామంత్రిని కోరింది. ఈ విషయం చర్చించడానికి రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలనికూడా ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసింది.

భారత ప్రభుత్వం త్వరలో ఒప్పందంపై సంతకాలు చేసేటట్టాయి.

అభిజ్ఞ వర్గాల సమాచారం ప్రకారం ఉత్తర వియత్నాంలో ని భారత రాయబారికి ఢిల్లీలో మధ్య సంప్రతింపులలో పురోగతి కానవచ్చినట్టు అయినట్లు తెలుస్తున్నది.

ప్రకటనపై సంతకాలు చేసినవారు.

1976 ఫిబ్రవరి 18 మంగళవారం	1975 ఫిబ్రవరి 19 బుధవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర మాఘ శుద్ధ నవమి: రా॥ 7.32 భరణి: మ॥ 1.55 వర్జ్యం: రా॥ 2.40 నుంచి 4.18 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర మాఘ శుద్ధ అష్టమి: రా॥ 7.20 కృత్తిక: మ॥ 2.25 వర్జ్యం: తె॥ 6.26 నుంచి

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్ర బడ్జెట్

బడ్జెట్ సీజను అంటే పన్నుల సీజను. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి వచ్చిందంటే అసలే పన్నుల భారంతో వంగిపోతున్న తమ నడుములపై ఆర్థిక మంత్రి కొత్తగా ఏ మేరకు పన్నుల భారాన్ని మోపుతారో అని అటు వ్యాపారస్తుల దగ్గర నుంచి ఇటు గృహస్థుల వరకు అందరు ఆదుర్దాతో ఎదురు చూస్తూ వుంటారు.

కాగా, మొన్న రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టిన 1975_1976 బడ్జెట్టులో కొత్తగా పన్నులు విధించనందుకు ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిని అభినందించాలి.

ఇది లోటు బడ్జెటే. వచ్చే ఆర్థిక సంవత్సరాంతానికి రాష్ట్ర బడ్జెట్టులో 20 కోట్ల 34 లక్షలు లోటు రాగలదని ఆర్థిక మంత్రి అంచనా వేశారు. ఇది తక్కువ లోటేమీ కాదు. ఈ లోటును పూడ్చడానికి కొత్త పన్నులను వేసే అవకాశం, లేకపోలేదు. అయితే, ఇటీవలనే వాణిజ్య పంటల పన్నును, నీటి తీరువా రేట్లను ప్రభుత్వం పెంచినందు వలనో ఏమో ఈ బడ్జెట్టు లోటును పూడ్చడానికి ఆర్థిక మంత్రి కొత్త పన్నుల రూపంలో ఎట్టి ప్రతిపాదనలు చేయలేదు.

బడ్జెట్టు లోటును పూడ్చడానికి ఆయన రెండు మార్గాలను సూచిస్తున్నారు. ఇప్పటి పన్నులను మరింత కట్టుదిటంగా వసూలు చేయడం ద్వారాను, కేంద్రం నుంచి ప్రణాళికకు ఇతోధికంగా సహాయాన్ని రాబట్టడం ద్వారాను ఈ లోటును పూడ్చవచ్చునని ఆయన ఆశిస్తున్నారు.

ఈ ఆశాభావం ఫలిస్తే మంచిదే. పన్నుల వసూలులో ఎన్నో లోపాలు వున్నందు వల్లనే వాటిని పూర్తిగా రాబట్టడం జరగక, ప్రభుత్వం ఆశించిన—అంచనా వేసిన—ఆదాయం రావడం లేదన్నది నగ్న సత్యమే. అందువల్ల, ఈ పన్నుల వసూలు వ్యవస్థను ఈ సంవత్సరంలో ఎంతగానో కట్టుదిట్టం చేస్తేనే ఆర్థిక మంత్రి ఆశిస్తున్న రీతిగా అదనపు ఆదాయం రాగలదు.

పోతే, ఈ ఏడాది బడ్జెట్టులో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి అభివృద్ధి కార్యక్రమాలకు హెచ్చు మొత్తాలను కేటాయించడం ముదావహం. మన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఎప్పటికప్పుడు పెరుగుతున్న, నానాటికి పెరుగుతున్న అవసరాలతో అది పోటీపడలేక పోతున్నది. అందువల్లనే ఇంకా మండు వేసంగి రాకపూర్వమే—ఈఫిబ్రవరిలోనే—విజయవాడ వంటి ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరాలో కోత విధించడం జరిగింది. అందు చేత, విద్యుదుత్పాదన కార్యక్రమాలకు వచ్చే ఏడాది ప్రణాళికలో 54 కోట్లు కేటాయించడం సముచితంగానే వున్నది.

మన ఆహారోత్పత్తిని అధికంచేసే ఇరిగేషన్ ప్రాజెక్టులు కొన్ని అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ఇరిగేషన్ పద్దుకింద బడ్జెట్టులో 38 కోట్లను కేటాయించడం జరిగింది. కాగా, మొత్తం ప్రణాళిక పెట్టుబడిలో 60 శాతం విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ అభివృద్ధి కార్యక్రమాలకు కెటాయించడం ముదావహం. అదే విధంగా ప్రణాళిక పెట్టుబడి కిందటి సంవత్సరం 84 కోట్లు మాత్రమే వుండగా, ఈ సంవత్సరం దీన్ని 112 కోట్లకు పెంచడం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థైర్యంగానే వున్నదనడానికి నిదర్శనం

అయితే, ధరలు ఇప్పటివలె ఎప్పటికప్పుడు పెరిగిపోతూవుంటే మాత్రం ప్రణాళిక పెట్టుబడి ఎంత పెరిగినా, పెరిగిన పెట్టుబడిని అవే మ్రింగివేస్తాయి. ధరల పెరుగుదల నిరోధానికి ప్రభుత్వం చర్యలు గైకొనకపోతే, ప్రణాళిక పెట్టుబడి పెరిగిందని సంతోషించి ప్రయోజనం వుండదు.

పోతే, 1980 నాటికి నాగార్జున సాగర్ నిర్మాణం పూర్తికావడానికి కేంద్రం నూరు కోట్ల రూపాయలు ఇస్తే, పది సంవత్సరాలలో పది లక్షల టన్నుల ధాన్యాన్ని అధికంగా పండించవచ్చునని, ఈ మొత్తాన్ని కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలని ఆర్థిక మంత్రి చేసిన విజ్ఞప్తి పూర్తిగా సమర్థనీయమైనది. ఈ అధికోత్పత్తి వల్ల ప్రయోజనం పొందేది కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదని, అది మొత్తం దేశానికి వుపకరించగలదని కేంద్ర ప్రభుత్వం గుర్తించడం అవసరం.

మద్రాసులో ఎన్. జి. ఓ.ల నిరసన ప్రదర్శన

మద్రాసు, ఫిబ్రవరి 17— తమిళనాడు ఎన్. జి ఓ.ల అసోసియేషన్ కేంద్రప్రభుత్వం రేపటో సమానంగా కరవుభత్యంచెల్లించాలన్న తమ కోరికకు మద్దతుగా ఫిబ్రవరి 24 వ తేదీన బడ్జెట్టు సమావేశం ప్రారంభమైనప్పుడు ఇక్కడ అసెంబ్లీ వద్ద నిరసన టింగ్ జరపడానికి నిశ్చయించినట్టు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ శివజ్ఞానంగారు తెలియచేశారు

తమిళనాడు సెక్రెటేరియట్ అసోసియేషన్, ఎన్. జి. ఓ.ల యూనియన్‌ల ఆందోళన నేడు మూడవ రోజులో ప్రవేశించింది

నేడు సెక్రెటేరియట్ ముందు టీబర్లతో సహా అయిదు వేలమంది పైగా ఎన్ జి ఓలు నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిపారు.

రాయపూరులో ఉద్రిక్త పరిస్థితి

లెవీకి వ్యతిరేకంగా బంద్ జరిపిన కారణంగా

రాయపూరు, ఫిబ్రవరి 17— ఛత్తీస్‌ఘర్ చెంబర్ సర్వేష్, సోషలిస్టు పార్టీల విజ్ఞప్తి ననుసరించి నేడు రాయపూరు జిల్లా బంద్ జరిగింది. రాయపూరు ఎట్టణంలో పెక్కు దుకాణాలు, విద్యా సంస్థలు మూసివేశారు. ప్యాసింజర్ బస్సులు రిక్షాలు పూర్తిగా నిలిచిపోయాయి

ఉత్పత్తిదార్ల లెవీ వసూలు, ధాన్యం స్వాధీనం ఉత్తరువు, భూమి అభివృద్ధి పన్ను వ్యవసాయపు ఆస్తి పన్నులనట్టి, లెవీ వ్యతిరేక ఆందోళనకారులపై అరాంగ్‌లో జరిపిన పోలీసు కాల్పులవల్ల నిరసనగా నేడు బంద్ జరపాలని విజ్ఞప్తిచేశారు

రాష్ట్రంలోని ఎయిడెడ్ కాలేజీలను స్వాధీనం చేసికొనాలని కోరుతూ కొన్ని విద్యార్థి సంఘాలు కూడా బంద్ పాటించాలని విజ్ఞప్తి చేశాయి.

బంద్‌కు వ్యతిరేకంగా కొందరు, అనుకూలంగా కొందరు విద్యార్థులు మోటారు బండ్లలో తిరుగుతూ పట్టణంలో ప్రచారాలు జరిపారు. రెండు భిన్నవర్గాల ఆందోళనల ఫలితంగా పట్టణంలో ఉద్రిక్తత ఏర్పడింది.

బంద్ అనుకూలురైన కొందరు విద్యార్థులు ఒకచోట తెరచివున్న దుకాణాలపై రాళ్ళు రువ్వినట్టు పోలీసులు తెలియచేశారు.

ఈజిప్టుతో తాత్కాలిక శాంతి ఒప్పందం

—ఇజ్రాయెల్ ప్రధాని ఆశాభావం

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 17— ఈజిప్టుతో తాత్కాలిక శాంతి సాధన అవకాశాలున్నట్టు ఇజ్రాయెల్ ప్రధాని యిట్జహాక్ రబిన్ అన్నారు

అయితే ఎంతమూల్యం చెల్లించి అయినా పరిష్కారం సాధించాలని ఇజ్రాయెల్ కోరుకొనడం లేదని అన్నారు.

సినాయ్ ఎడారిలో ఇజ్రాయెల్ స్వాధీన పరచుకున్న పైలోట్ గనులను ఈజిప్టుకు అప్పగించగలదని. ఈ చర్యకు ప్రతిఫలంగా రెండు సంవత్సరాలపాటు శాంతి పరిరక్షణకు ఈజిప్టు హామీనివ్వాలని ఇజ్రాయెల్ కోరిందని ఇజ్రాయెల్ వార్తాప్రతిక వెల్లడించింది.

ఈ వార్తపై వ్యాఖ్యానిస్తూ ఇజ్రాయెల్ ప్రధాని పై విధంగా అన్నారు.

ఇజ్రాయెల్ ప్రధాని ఇటీవల హైఫా వద్ద కార్మికుల సభలో ప్రసంగిస్తూ "ఇలాంటి కృతజ్ఞతతోనే ఇజ్రాయెల్ సంప్రతింపులు జరపగలదని. ఏమకు ఏమి కావాలో. ఎది అరబ్బులకు ఇవ్వాలో నిర్ణయించగలదని అన్నారు.

తరచు యుద్ధాలకు దిగే వైఖరిని ఈజిప్ విడనాడితే, ఇజ్రాయెల్ కయిరోతోపూర్తిగా సహకరించగలదని అన్నారు.

ఈజిప్టుకు ఆక్రమిత భూభాగాలు అప్పగించే విషయంలో ఇజ్రాయెల్ కొన్ని స్వల్పమైన మార్పులను చేసినట్టు తెలుస్తున్నది.

ఇజ్రాయెల్‌పై యుద్ధవర్యలలో ఈజిప్ పాల్గొనదనవి. అట్టి హామీని ఈజిప్ బహిరంగంగా యివ్వాలని ఇజ్రాయెల్ కోరుతున్నది.

ఈజిప్టు వైఖరి

సినాయ్‌నుంచి ఇజ్రాయెల్ పాక్షికంగా ఉపసంహరించుకోవడం, జినీవా మహాసభకు దోహదంచేస్తుందికాని దాని ప్రత్యామ్నాయంగా వుండదని ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్‌సాదత్ నిన్న తెలిపారు.

అరబ్‌దేశాల సమాదారశాఖల మంత్రుల సమావేశంలో ఈజిప్టు ప్రెసిడెంట్ ప్రసంగిస్తూ తాము జినీవా సమావేశంలో పాల్గొనగలమని, పశ్చిమసీయా సమస్యకు సంబంధించిన అన్ని వస్తువుల వారు కూడా రాగలరని అన్నారు. పెద్దతోవ పట్టించే ఇజ్రాయెల్ ఎత్తుగడల విషయంలో అరబ్‌దేశాలు అప్రమత్తతతో వుండాలని హెచ్చరించారు.

ఇజ్రాయెల్ విధించిన విషమ షరతులవలన పశ్చిమసీయాలో అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ రాజీ ప్రయత్నాలు ఫలించే సూచనలు కన్పించడం లేదని ఈజిప్టు వారపత్రిక "రోజ్‌ఎల్ యూసఫ్" వెల్లడించింది

సినాయ్ నుంచి ఉపసంహరణకు ఈజిప్టు ఇజ్రాయెల్ వద్ద కఠిన వైఖరిని విడనాడాలని ఇజ్రాయెల్ వద్ద పడుతున్నది అని ఆవ్రతిక వెల్లడించింది

ఈజిప్టు, సిరియా ఆక్రమిత భూభాగాల నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరించుకోవాలి కయిరో పట్టబడు తున్నట్టు ఆ వత్రిక వెల్లడించింది

బాన్‌లో కీసింజర్ చర్చలు

అమెరికా విదేశాంగ మంత్రి కీసింజర్ నిన్న బాన్ సమీపంలోని గైమ్‌నిచ్ భవనంలో పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి హన్స్‌డైట్రిచ్ గెంచర్‌తో చర్చలు జరిపారు.

పశ్చిమసీయా, సైప్రస్, యూరప్‌లో సమష్టి భద్రత మున్నగు అంశాలపై ఉభయ దేశాల మధ్య ఏకాభిప్రాయంవుంది.

ఇజ్రాయెల్ మనుగడను గుర్తించినంత కాలం, పాలస్తీనా సంస్థతో సంప్రతింపులు జరిపే ప్రసక్తి లేదని కిసింజర్ పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి ఎగ్జిబిషన్‌లు

స్వాతంత్ర్య పోరాట సమయంలోదేశీయ వస్తువులు కొనుగోలు చేయాలి అన్నది ఆకాంక్ష. అందుకు ముందు మన ఆర్థిక జీవితాన్ని దెబ్బకొట్టిన విదేశ వస్తువులపై మోజును ఎదుర్కొనడం ఒక పోరాటంగా వచ్చింది. ఈ పరిస్థితి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కనబడుతుంది

ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెచ్చేటప్పుడు ఇతర అయిటమలతో కలిపి ప్యాకేజులుగా ముడిపెట్టుకొనకపోతే, సరకు సప్లయి చేయదోమని చెప్పే హోల్‌సేల్ వ్యాపారపు ఎద్దతిలో బొంబాయి పెద్దఎంపిణీ దారుల కంట్రోలు ఎద్దతి ఒక కారణం. ఉదాహరణకు, కంట్రోలున్న రోజులలో ఒకడు ట్రాక్టరు పైరు కొన్నాడు. వారికి సైకిలు టాలీట్యూబు అంటగట్టారు. ధరలు ఎడిపోయేసరికి అవి పిల్లలు ఆడుకోవలసి వచ్చింది ప్రదేశం లేకపోవడంవలన, సంప్రదాయ ఎద్దతిలో పంపిణీదారులు ప్రాంతీయ పరిశ్రమలను ప్రోత్సహించే దోరణి లేకపోవడంవలనను అర్థంచేసుకుంటే మనకు ఎందువలన విజయవాడలో ఈ నిస్తబ్ధత వుందో అర్థమవుతుంది. విజయవాడ పంపిణీ శాఖలో గరిష్ఠ స్థాయి వచ్చింది. ప్రతి సంవత్సరం సుమారు 600 కొట్లు సరకులు అమ్మే విజయవాడలో పంపిణీ శాఖ ఎలా అభివృద్ధి అవుతున్నదో చూద్దాం.

అనుసరణ దృష్టి

మనం అనుసరణ దృష్టితోచూస్తామేగాని, పరిశీలించి పరిశోధించమని కొందరికి అనిపిస్తుంది. ఒక రైస్‌మిల్ పెడితే లేక షాపు పెడితే వారికి ఎంత లాభం వస్తుందో చూస్తారుగాని ఆ పరిశ్రమకు ఎంత మార్కెట్ వున్నదీ పరిశోధించి చేయరు. ఆ పరిశ్రమలో ఎక్కడ ఖాళీలు (ఓపెనింగ్స్) వున్నాయో చూడరు. అదేవిధంగా మిషనరీ షాపులు. ఏదైనా షాపుపెట్టి సరకు అమ్ముకుంటేచాలునని. సరకు విడుదల చేసుకుంటే చాలునని అనుకుంటారు. అంతే కాని, ఆ వినిమయసరకు తయారుచేసే టెక్నాలజీ అభివృద్ధిపరచి ఉత్పత్తి చేయాలనుకోరు

ఎగ్జిబిషన్లు అన్నవి ఎలా వుండాలి? వాటి ధ్యేయం ఏమిటి? అని చేయవలసిన కృషి ఎమిటి? అన్నదర్శ ఈమధ్య చాలా ఎక్కువగా వినబడుతోంది ఎమ్యూజిమెంట్ పార్కులు, ఫ్యాన్సీ సామానులు గృహోపకరణ సరకులు అమ్మే సాల్స్‌తో నిండిపోతున్నాయి. అంతే కాని, ప్రాంతీయాభివృద్ధిని పెంపొందించేలాగున, లలితకళలు ప్రతిబింబించేలాగున తయారుచేసుకోవలసి వస్తున్నది. ఉదాహరణకు, ఒక పట్టణంలో తయారయ్యే సరకులకు ప్రచార ఎద్దతిలో ఆ ఎట్టణం ఎలాంటి సరకులను ఉత్పత్తి చేయగలదు? అన్న స్థాయిలో జరపవలసిన ఆవశ్యకత వస్తున్నది ఎగ్జిబిషన్లు ఎలా వుండాలి? అన్నది ఆ ప్రాంతీయ పరిస్థితిని విశ్లేషించితే ఎగ్జిబిషన్లు చేయాల్సిన విధులు, సూత్రాలు నిర్ణయించవచ్చు.

ప్రచారంలో సమస్యలు

అమెరికా గుర్తుపెట్టబడ్డ మార్కెట్‌లో సరకు ప్రవేశపెట్టినపుడుకంటె ఆ తరువాత దాచ్‌లో సరకులు చాలా తవకగా వుంటాయి. పుస్తకాలు కూడా అదే రకంగా మొదట దాచ్‌లో కంటె ఆ తరువాత దాచ్‌లో తక్కువ ఖరీదుపుంటాయి వినిమయ సరకులు. వస్త్రాలు, కొత్త ఫ్యాషన్‌లు మొదటి దాచ్‌లో ఎక్కువ ఖరీదుంటాయి గాలి మార్పు, కొంత వాతావరణం రావాలి. దానికి ఎగ్జిబిషన్లు దోహదంచేయాలి. చిన్న తరహా పరిశ్రమలకు మొదటగా సరకు ప్రవేశపెట్టినపుడే తవకగా సప్లయిచేసి మార్కెట్లు సంపాదించాలి. ఇందుకు ఎగ్జిబిషన్‌లు, చిన్న పరిశ్రమలకు సహకారం అవసరం.

శ్రీ కాటుగడ్డ నర్సయ్య

కేంద్రీకరణ

హైదరాబాద్‌లో కేంద్రీకరణ జరగాలన్న ప్రభుత్వ దోరణివల్ల విజయవాడలో పరిశ్రమ స్థాపించాలన్న నిశ్చితమైన భావాలు పెంపొందడానికి అలస్యం కావచ్చు. పరిశ్రమలో పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యాను, పరిశ్రాత్మకంగా అభివృద్ధి అయిన కేంద్రాల నుంచి పరిశ్రమ అనుకూల స్థలాలకు తరలి రావాలంటే కొంత కృషి పరిశోధన జరగాలి. ఈ నాటి సాంఘిక పరిస్థితులలో పరిశ్రమ అభివృద్ధి ఎలా జరుగుతోంది అని పరిశీలించితే ఈ విషయం అందరు అర్థం చేసుకోవచ్చు

వికేంద్రీకరణ

పరిశ్రమ వికేంద్రీకరణకావాలి అన్న దిశ ఆసన్నమైంది. దానికి గరిష్ఠ స్థాయి కావచ్చు ఖర్చులు పెరగడం కావచ్చు. రవాణా ఖర్చులు కావచ్చు, పనివారల సమస్యలు కావచ్చు. కాని. గుత్తదోరణులు విపరీతమైన పెట్టుబడుల అవశ్యకత పరిశ్రమల వికేంద్రీకరణ జరగనివ్వవు. వృధా అయిపోతున్న అంగీకరిస్తారు అనుకూల స్థలాలలో ఎక్కువగా పరిశ్రమలు పెరగకపోవచ్చు.

ప్రభుత్వం తీసుకొనబోయే కొత్తధోరణులవల్ల ఇనుము వంటి ముడి ఎదార్థాలను పెద్ద స్థాయిలో వినిమయదారులకు సప్లయి చేస్తారు. దానివల్ల చిన్నతరహా పరిశ్రమలు వినిమయదారుల చేతిలో, సప్లయిలను ఆమలుజరిపే పోటీ ఎద్దతులను ఎదుర్కొనవలసి వస్తుంది.

విజయవాడలో ఎగ్జిబిషన్

విజయవాడలో ఫిబ్రవరిలో ఏర్పాటు చేయబోయే ఎగ్జిబిషన్‌లో విజయవాడలో తయారయ్యే సరకులు ప్రదర్శించడానికి ఈ ప్రాంతంలోని వారు ముందుకు రావాలి విజయవాడలో తయారయ్యే ఇంజనీరింగ్ సామానులు ప్రదర్శించడానికి కృషి చేయాలి. వత్రికలవారి సహకారంతో వాటిని ప్రచారంలో పెట్టగలగాలి. అంతే కాక, విజయవాడలో ఎక్కువగా అమ్ముడు పోతున్న మెషినరీ సామానులు మొదలైనవి తయారుచేసేవారిచేత కూడా ఎగిబిషన్‌లో ప్రదర్శించేట్టు కృషి జరగాలి. అదే విధంగా గ్రీన్ రివల్యూషన్ (వ్యవసాయ పరిశ్రమ) రెడ్ రివల్యూషన్ (మాంస పరిశ్రమ). మృత ఎరువు వినియోగ పరిశ్రమలు, మందులు మొదలైనవి వైట్ రివల్యూషన్ (పాల పరిశ్రమ)కు సంబంధించిన డైరీ సామానులు బ్లూ రివల్యూషన్ (చేపలపరిశ్రమలు) సంబంధించిన నిల్వచేసే విధానాలు మొదలగునవి ప్రదర్శించబడాలి.

విజయవాడ పరిసరాలలో ఎన్నో సరకులు ఉత్పత్తి అవుతున్నాయి. బొంబాయి, మద్రాసు, కలకత్తాలకుపోయి సరకులను తెచ్చుకోవడానికి అలవాటుపడ్డారు. అచ్చట నుంచి వచ్చే సేల్స్‌మెన్‌లో పరిచయం వున్నవారు ఆ సరకులు కొనడానికి అటు షాపులవారు, ఇటు వినిమయదారులు అలవాటు పడిపోతున్నారు.

ఎగ్జిబిషన్ థీమ్

విజయవాడలో ఎగ్జిబిషన్‌లు సహజంగా పుష్కరాలకు, ఎప్పుడైనా వారిశ్రామిక ప్రదర్శనలు పెడేవారు. అందే ఏదో ఎగ్జిబిషన్‌లు పెట్టామని అనిపించేవారు ప్రతి ఎగ్జిబిషన్‌కు ఒక ధ్యేయం అంటూ వుండాలి పరిసరాలలో అభివృద్ధికావడానికి అవకాశం వున్న, వ్యవసాయానికి ఆధారమైన పరిశ్రమలను సూచించగలిగిన విధంగా (రూరల్ ఎకెక్టివ్ కేషన్) లాగా రూరల్ ఇండస్ట్రీస్ ఎగ్జిబిషన్ ధ్యేయం అయితే ఎంతో వుపయోగముంటుంది. ఆ దృక్పథంతోనే ఏర్పాటు జరుగుతున్నాయి. అందువల్ల విజయవాడలో తయారుచేసే పరికరాలను పిండిమరలు, యంత్రసామాగ్రి అన్నీ ప్రదర్శించడానికి అందు ప్రయత్నించాలి నలుగురికి తెలిస్తే కాపీకొడితారన్న భయం పద్ధతిలో రహస్యంగా వుంచితే మార్కెటింగ్ అవకాశాలు పెరగవు ఎక్కడ వున్నవారు అక్కడే వుంటారు అందరు గుర్తించి ముందుకు రావాలి

ఎల్. ఎన్. మిశ్రాకు పార్లమెంటు శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— పార్లమెంటు సమావేశాల మధ్యకాలంలో మరణించిన కేంద్ర మంత్రి శ్రీ లలిత్ నారాయణ్ మిశ్రా. మరి ఎడుగురు మాజీ సభ్యులకు నేడు పార్లమెంటు ఉభయ సభలలో సభ్యులు ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ ఎల్.ఎన్. మిశ్రా మంచి పరిపాలకుడని, సౌమ్యత, సౌజన్యం మూర్తీభవించిన వ్యక్తి అని లోకసభలో సోషలిస్టు సభ్యుడు శ్రీ మధు లిమాయే నివాళులర్పించారు. 'శ్రీ మిశ్రా దారుణ మరణంతో దేశం ఒక గొప్ప స్వాతంత్ర్యయోధుడిని, ఎన్నతగిన పార్లమెంటేరియన్‌ను కోల్పోయింది' అని ఆయన అన్నారు.

శ్రీ మిశ్రా మరణం గురించి ప్రస్తావించడానికి స్పీకర్ శ్రీ జి ఎస్. ధిల్లాన్ లేచి నిలబడగానే శ్రీ మధులిమాయే ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుచూచారు. స్పీకర్ అందుకు అనుమతించలేదు. దానితో పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకొని రావడం తన హక్కు అని శ్రీ లిమాయే వాదించారు. ఈ హక్కు కోల్పోవడానికి తాను అంగీకరించబోనని కూడా ఆయన స్పష్టంచేశారు. ని ఎల్. డి. కి చెందిన శ్రీ జనేశ్వరమిశ్రా శ్రీ లిమాయేను సమర్థించారు.

శ్రీ మిశ్రా అంకితమైపోయిన స్వాతంత్ర్యయోధుడని, సమర్థుడైన పరిపాలకుడని, సహృదయుడైన మంచి స్నేహితుడని శ్రీ ధిల్లాన్ అభివర్ణించారు.

లోకసభ సమావేశాల మధ్య కాలంలో మరణించిన శ్రీయుతులు ప్రతాప్‌సింగ్, టి. సుబ్రహ్మణ్యం, హీరాలాల్ శాస్త్రి, శంకరరావ్‌దేవ్, కుమార్‌దాస్, కృష్ణచార్ సింగ్, జమాల్ మొయిద్దీన్‌లను గురించి కూడా శ్రీ ధిల్లాన్ ప్రస్తావించారు.

ఆ రోజుకు సభ అప్పుడు వాయిదా పడింది.

రాజ్యసభలో

మాజీ రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మాజీ సభ్యులు రమేష్‌చంద్రవ్యాస్ శివపణ్ణాపిళ్లై. జమాల్ మొయిద్దీన్ మృతి పట్ల రాజ్యసభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది

శ్రీ మిశ్రా మరణంతో దేశం ఒక సమర్థుడైన పరిపాలకుడిని, గొప్ప పార్లమెంటేరియన్‌ను కోల్పోయిందని రాజ్యసభ చైర్మన్ శ్రీ బి. డి. జట్టి పేర్కొన్నారు.

సభ్యులు రెండు నిమిషాలపాటు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు.

సి. పి. ఐ. పై ఆరోపణలు

శ్రీ భూపేష్‌గుప్తా ఖండన

న్యూఢిల్లి, ఫిబ్రవరి 17 — కాంగ్రెసు వ్యవహారాలలో జోక్యం చేసికొనడానికి తమ పార్టీ ప్రయత్నిస్తున్నదనే ఆరోపణ "ఎచ్చి అబద్ధ"మని నిన్న సి పి ఐ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా అభివర్ణించారు. తమ పార్టీ ఎల్లప్పుడు వివిధ అంశాలపై వాటి మంచిచెడ్డలనుబట్టి తన వైఖరిని నిర్ణయించుకొంటున్నదని ఆయన ఎకటించారు.

ఇక్కడ సి పి. ఐ. పార్లమెంటు వర్గం సమావేశం జరిగిన తర్వాత శ్రీ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ ఇట్టి వ్యాఖ్యచేశారు.

అభివృద్ధి నిరోధక శక్తులపై జరుగుతున్న పోరాటాన్ని దుర్బలం కానీయక దృష్టితో ఇట్టి ఆరోపణలు చేస్తున్నట్టు సి పి. ఐ. నాయకుడు విమర్శించారు.

సి. పి. ఐ. వ్యతిరేకించి నప్పటికీ శ్రీ కమలాపతి త్రిపాఠి రైల్వే మంత్రిగా నియమించడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియా చేసిన ప్రకటన గురించి ప్రస్తావిస్తూ సి. పి. ఐ. నాయకులలో ఎవరూ ప్రధానిని కలుసుకొని రైల్వే మంత్రిగా ఎవరిని నియమించాలనే విషయమై అమెకు సలహా నివ్వడం జరగలేదని శ్రీ గుప్తా ఖండించారు.

ప్రవర్ధమానం కాగల ఇండియా-చైనా స్నేహం

ఛావోచెంగ్_హూంగ్ ఆశాభావం

కలకత్తా ఫిబ్రవరి 17—ఇండియా, చైనాల మధ్య స్నేహం పెంపొందగలదన్న ఆశాభావాన్ని చైనాసాంస్కృతిక క్రీడా వ్యవహారాల ఉపమంత్రి ఛావోచెంగ్—హూంగ్ నేడు వ్యక్తం చేశారు

33వ ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలు జరిగిన ఇక్కడి నేతాజీ స్టేడియంలో 'కామిలి (రవళ పువ్వు) మొక్కను ఛావోచెంగ్-హూంగ్ నాటారు.

యు. ఎన్. ఐ విలేకరికి ప్రత్యేకంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో, రెండు దేశాల మధ్య స్నేహానికి ప్రతీకగా తాము ఈ మొక్కను నాటినట్టు ఆయన చెప్పారు.

ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొన్న చైనా క్రీడాకారుల బృందానికి నాయకుడుగా ఇక్కడికి వచ్చిన చైనా మంత్రి రేపు ఇక్కడి నుంచి ఢిల్లీ వెడుతున్నారు. తనకు ఆతిథ్యం ఇచ్చిన వారిపట్ల ఏర్పాట్లు చెస్తే తాను భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొనగలనని ఆయన అన్నారు. మాకు ఆతిథ్యం ఇచ్చి వారు చేసే ఏర్పాట్లను మేము గౌరవిస్తాం అని ఛావోచెంగ్-హూంగ్ పేర్కొన్నారు.

"ఎంతకాలం ఢిల్లీలో వుందామని అనుకొంటున్నారు' అని ప్రశ్నించగా "ఎది రోజులు" అని ఆయన సమాధానం చెప్పారు. భారతదేశంలో చూడతగిన ఇతర ప్రదేశాలను తాను చూడగోరుతున్నట్టు మరొక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఒక్క చైనాతప్ప స్టేడియం ఆవరణలో పోటీలలో పాల్గొన్న దేశాల ప్రతినిధివర్గాలు మొక్కలను నాటాయి.

రాత్రి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్‌ని కలుసుకున్న చైనా మంత్రి నేటి ఉదయం స్టేడియంలో మొక్కను నాటారు.

మహారాష్ట్ర నాయకులతో కాంగ్రెసు అధ్యక్షుని చర్చలు

బొంబాయి, ఫిబ్రవరి 17—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా నిన్న కొచ్చిన్ వెడుతూ ఇక్కడ ఆగినప్పుడు కొత్త మహారాష్ట్ర మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి ముఖ్యమంత్రిగా నియమించబడిన శ్రీ ఎస్ బి. చవాన్, మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. కె. సావంత్, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రజనీ పటేల్‌లతో చర్చలు జరిపారు.

జనవాక్యం

అధికారుల అశ్రద్ధకు కంట్రాక్టర్లు బాధ్యులా?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనర్ మినరల్స్ రూల్సు 1966 లో ఏర్పరచినవి. అందులో కట్టుబడిరాయి, కంకర, ఇసుక వంటి నిర్మాణపు మెటీరియల్స్‌పై విధించిన క్వారీఫీజు కంట్రాక్టర్లకేకాక, ఈ వస్తువులతో నిర్మాణాలు జరుపు అన్ని డిపార్టుమెంట్లకూని. క్వారీ లీజులిచ్చి ఫీజులు వసూలుచేసే రెవిన్యూ, ఫారెస్టు, రివర్ కన్‌సర్వేన్సీ గనులశాఖలు గానివి అయినా కొని వ్యవహరించలేదు. అంతేకాక, ఈప్రభుత్వ డిపార్టుమెంట్లవారే కంట్రాక్టర్లను సీనరేజ్ రేట్ల విషయంలో పొరబడుచుట్టు చేశారు

ఉదాహరణకు పి. డబ్ల్యు. డి. విజయవాడ సర్కిల్‌లో 1973 వరకు అమలులో వున్న స్టాండర్డు షెడ్యూలు రేట్లలోని సీనరేజి రేట్లు (ఇదే విద్యుత్‌శక్తి, రహదారులు తదితర నిర్మాణపు శాఖలన్నింటికి వర్తించగలదు) మైనర్ మినరల్స్ రూల్సులోని సీనరేజి రేట్లకన్న పోలిక లేనంత తక్కువగా నిర్ణయించాడు. మైనర్ మినరల్ రూల్సులో సూరడుగులకు కంకరకు నాలుగు రూపాయలు విధించగా, పి. డబ్ల్యు. డి. విజయవాడ సర్కిల్‌వారి షెడ్యూల్సులో 28 పైసలు, 42 పైసలు మాత్రం అమలుజరిపారు. అలాగే గ్రావెలుకు మైనర్ మినరల్ రూల్సులో సూరడుగులకు రు. 1_50 వుండగా 28 పైసలు, 42 పైసలు, కార్రాయికి మైనర్ మినరల్ రూల్సులో సూరడుగులకు రెండు రూపాయ లుండగా 28 పైసలు అమలుజరిపారు. ఈ స్వల్పపు సీనరేజి రేట్లను కూడా కలుపకుండా తయారుచేసిన ఎస్టిమేట్లు, రేట్లు అనేకం కలవు.

అంతేకాక, ఇరిగేషన్ బ్రాంచిలో ప్రభుత్వ క్వారీనుంచి తీసికొన్న కార్రాయి, కంకర, ఇసుక లాంటి మెటీరియల్స్‌కు సీనరేజి ఉండదనే షరతులలో కంట్రాక్టర్లతో అగ్రిమెంట్లు చేయించారు.

అలాగే అటవీశాఖవారు క్వార

ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని తగ్గించే మూలిక ఒకటి రాజస్థాన్ వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ శంభునాథ్‌గారి మనుమడు శ్రీ కేశవ మోహన్ లాల్‌చే (పేదవారికి)పంచిపెట్టబడుతున్నది

ఈ మూలికను ఒక సన్యాసి శ్రీ శంభునాథ్‌కు ఇచ్చారు. 40 సంవత్సరాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన విస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వం పింఛను ఇచ్చింది. ఈ సత్కార్యాన్ని తన మనుమునికి అప్పగించి ఆయన సన్యాసి ఆశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే భాగ్యవంతులకు ఈ సత్కార్యానికి విరాళమీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకమంది ఉబ్బసం రోగులు దీర్ఘకాల వ్యాధి పీడితులుకూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనంపొందారు. ఈ మూలికకోసం ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

శ్రీ కేశవ మోహన్ లాల్
పి. బి. నెం. 11463, కలకత్తా-6.

Naa/K

టెండరు నోటీసు

ప్రభుత్వ ఎపువుల పారం బనవాసికి, రూ. 12 000-00 విలువలో 2'×3' సైజుగల కడప నాపరాళ్ళు సప్లయిచేయుటకు గాను- ది. 25-2-75 నేదీ సాయంత్రం గంటల వరకు సూపరింటెండెంటు ప్రభుత్వ ఎపువులపారం, బనవాసి, వయా యమ్మిగనూరు, కర్నూలు జిల్లా వారిచే సీలువేసిన టెండర్లు కోరబడినవి.

ఇతర సమాచారములు షెడ్యూలుతో సహా టెండరు ఫారం సెట్టును రు. 5-20 స్వయముగా కాని, M. O. ద్వారాకాని చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారములు ఒకరివి మరొకరికి బదిలీ చేయుటకు వీలులేదు.

(సం) కె. వి. రమణారెడ్డి,
సూపరింటెండెంట్,
ప్రభుత్వ ఎపువుల పారం బనవాసి,
(వయా) యమ్మిగనూరు.

పిన్‌కోడ్ నెం. 576 30 కర్నూలు జిల్లా
ది. 31-1-75
ఫోను నెంబరు 65. యమ్మిగనూరు.

205/Advt/75/11.2.75.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మత్స్యశాఖ వేలము నోటీసు

మత్స్యశాఖవారి స్వాధీనం చేసుకొనబడిన ఈ క్రింది నమోదైన యాంత్రికపు నావ మరియు ఇంజను "పున్నమి పున్న" స్థితి షరతుపై విజయవాడ మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు వారిచే మంగళవారము తేదీ 25-2-75 నాడు 2.00గంటలకు నెల్లూరు జిల్లాలోని కృష్ణాపట్నంలోని మత్స్యశాఖ అసిస్టెంటు ఇన్‌స్పెక్టరువారి కార్యాలయం వద్ద బహిరంగముగా వేలము వేయబడును. పాటలో పాల్గొనువారు రు. 1000/-లు బొనాన ధరావతు చెల్లించవలెను.

2. వేలము షరతులు, నావ వివరములు విజయవాడ మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు వారి కార్యాలయం నుండి కాని నెల్లూరు అసిస్టెంటు డైరెక్టరు వారి కార్యాలయం నుండి కాని ఆఫీసు పనివేళలో ఏ రోజైనను రు. 2/-లు (రెండు రూపాయలు) నగదుగా కాని మనియార్డరు ద్వారా కాని చెల్లించి పొందవచ్చును.

వేలం వేయించు నావ వివరములు.
నావ వివరములు : పి. బి. 20.
నావ పొడవు : 30 అడుగులు
ఇంజను వివరము : బక్ 33 హెచ్. పి.

అసిస్టెంటుడైరెక్టరు, మత్స్యశాఖ,
విజయవాడ.

297/Advt/75/11-2-75.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పరిశ్రమల శాఖ
గ్రామీణ పరిశ్రమల పథకము, గుంటూరు.

వస్త్రరంగము, కమ్మరము, చర్మకార వృత్తులకు సంబంధించిన అభివృద్ధి చెందిన పనిముట్లను సరఫరా చేయుటకు డూప్లికేటులో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు కవరుమీద "అభివృద్ధి చెందిన పనిముట్ల సరఫరాకు టెండర్లు" అని వ్రాయవలెను.

1. పరికరముల విలువ : సుమారు రు. 55.000.
2. చెల్లించవలసిన ధరావత్తు : సరఫరా చేసే మొత్తం విలువలో 2½%
3. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేదీ 25-2-1975.
4. టెండర్ల తెరచు తేదీ 25-2-75 సా. 3.00 గంటలు.

పూర్తి వివరములలో స్పెసిఫికేషనులు షరతులు, నిబంధనలు వగైరాలతో కూడిన టెండరు ఫారములను రు 5-20 వంతున రొఖముగా లేక మనియార్డరు ద్వారా చెల్లించి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ప్రొజెక్టు ఆఫీసర్ (ఆర్.ఐపి.) గుంటూరు 522004 వారి నుండి పొందవచ్చును. ఈ డబ్బు తిరిగి ఇవ్వబడదు. ధరావత్తు చెల్లించనిదే టెండర్లు అంగీకరించబడవు అదనపు టెండరు ఫారములు పారం ఒకటికి రు. 0-55 పై. చెల్లించిన సరఫరా చేయబడును.

ఫర్ జిల్లా కలెక్టర్,
పరిశ్రమల విభాగము, గుంటూరు

19/Advt/75/7-2-75

1980 నాటికి పెట్రోల్‌లో స్వయం సమృద్ధి సాధన
హైదరాబాద్‌లో శ్రీ భానుప్రసాద్ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 17— భారత దేశంలో పెట్రోలు అన్వేషణ కృషిని ఒక ఏడాదిగా బాగా విస్తరించడం జరిగిందనీ, సముద్రం అడుగున పెట్రోలు అన్వేషణకు ఈ కృషి ఫలవంతం అయిందని 1980 ప్రాంతాలనాటికి దేశం ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించడం సాధ్యంకాగలదని పెట్రోలు సహజవాయువుల కమిషన్ చైర్మన్ శ్రీ ఎస్. భానుప్రసాద్ ఇక్కడ పేర్కొన్నారు.

ప్లాంటిక్స్-1975' మూడవ జాతీయ సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ భానుప్రసాద్, మిగిలిన వనరుల మీదకన్నా పెట్రోలు వనరులుకూడా వాడకంలో తగ్గిపోగల గుణం కల్గినవి కావడంచేత, పెట్రోలు ఉత్పత్తుల వినియోగం విషయంలో చాలా పొదుపు పాటించాలని సూచించారు.

దేశంలో పెట్రోలు వినియోగం బాగా పెరిగిపోతుండడంవల్ల ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. కడచిన 15 సంవత్సరాలలో పెట్రోలు వినియోగం నాలుగురెట్లు పెరిగిపోయిందనీ, పెట్రోలు దిగుమతులకోసం విదేశీ మారకద్రవ్యంలో మూడవవంతు దేశం ఖర్చుచేస్తున్నదనీ, సంవత్సరానికి 7.8 శాతం పెరుగుదల చొప్పున దేశంలో పెట్రోలు వినియోగం అయిదవ ప్రణాళిక అఖరుకు 320 లక్షల టన్నులకు చేరుకోగలదని శ్రీ భానుప్రసాద్ వివరించారు.

కడచిన ఒక సంవత్సరంగా పెట్రోలు అన్వేషణ కృషి బాగా విస్తరించబడినప్పటికీ, 1980 నాటికి దేశం పెట్రోలు విషయంలో స్వయంసమృద్ధి సాధించే అవకాశాలు పున్నప్పటికీ పెట్రోలు ఎప్పటికప్పుడు పెరిగిపోయే పరిమాణాలలో లభించగలదని ఏళ్ళకాలు రూపొందించడం తగని పని అని ఆయన చెప్పారు.

ఎరువులు, రవాణా, వ్యవసాయం వంటి అన్ని రంగాలలో పెట్రోలు అవసరాలను పరిశీలించి, తక్కువ పెట్రోలు వినియోగంతో ఆ రంగాలలో పనిని ఎటిష్టంగా నిర్వహించగలిగే విధంగా కృషి సాగించవలసి వున్నదని శ్రీ భానుప్రసాద్ చెప్పారు. ఈ కృషిలో ఇంజనీర్లు, ముఖ్యంగా ప్లాంట్ ఇంజనీర్ల పాత్ర చాలా ప్రముఖమైనదని ఆయన అన్నారు.

తొలుత ఈ సదస్సును ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ ఈ క్కాలిక గవర్నర్ శ్రీ ఎస్ ఓబులరెడ్డి, రాష్ట్రంలో పారిశ్రామికీకరణ పెరిగిపోతున్న దృష్ట్యా ప్రభుత్వంకాని, లేదా ఒక నిపుణుల సంస్థకాని ప్లాంట్ ఇంజనిరింగ్‌లో శిక్షణ ఇవ్వాలని సూచించారు.

దేశ మారక ద్రవ్యం ఆదా చేయడంలో ప్లాంట్ ఇంజనీర్లు తమ కృషితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఎరువుల మంత్రి శ్రీ పి. జనారెడ్డి అధ్యక్షత వహిస్తూ, రాష్ట్రంలో ఉత్పత్తిని పెంచేందుకు ఎరువుల నిర్వహణ స్థాయిని పెరుగుపరిచే నిమిత్తం ప్రభుత్వానికి, శిక్షణుల సంస్థలకు మధ్య మరింత సహకారం కావలసిన అవసరం ఎంతైనా వున్నదని పేర్కొన్నారు.

దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి
వచ్చే ఏడాదిలో పరిస్థితి మరింత మెరుగు కాగలదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—దేశంలో ఇప్పటికాలపై ప్రోత్సాహకరంగా వున్నాయి, వచ్చే సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి మరింత గా పెరుగగలదనీ తగ్గిపోగలదని మొన్న వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ సూచించారు.

నీటి వసతి లేని ప్రాంతాలలో కూడా వర్షాలు కురిసినందువల్ల కలిగి, ఆముదం వగైరా ఎంటలు బాగా పుష్కట్టు వివిధ రాష్ట్రాల నుంచి రిపోర్టులు అందినవని శ్రీ జగజీవన్‌రామ్ ఇక్కడ ఢిల్లీ కృషక్ సమాజ్ అధ్యక్షతన జరిగిన గోధుమ ఉత్పత్తిదార్ల సమావేశంలో తెలియజేశారు

దినదినాభివృద్ధి చెందుతున్న ఇండియా, రష్యాలమైత్రి
శ్రీమతి గాంధి అభిభాషణ

మాస్కో, ఫిబ్రవరి 17— కడచిన దశాబ్దిలో ఇండో-సోవియెట్ మైత్రి దినదినాభివృద్ధి చెందినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

భారత రాయబార కార్యాలయం వారు రష్యన్ భాషలో ప్రచురిస్తున్న "ఇండియా" అనే పత్రికకు పంపిన సందేశంలో శ్రీమతి గాంధి ఈ వ్యాఖ్య చేశారు.

ఈ పత్రిక ఇప్పుడు తన సదస వార్షికోత్సవం జరుపుకుంటున్నది.

ఈసందర్భంలో ఏర్పాటైన ఉత్సవంలో ఇండో-సోవియెట్ సాంస్కృతిక సంబంధాల సంఘం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ హై. పెలిషెన్ భారతీయ పత్రిక కృషిని ప్రశంసించారు. వివిధ రంగాలలో, తన ప్రాచీన సంస్కృతిలో ఇండియా సాధించిన విజయాలను సోవియెట్ ప్రజలు తెలుసుకొనడానికి అది ఒక దర్పణం వలె ఉపయోగపడుతున్నదని. ఉభయదేశాల ప్రజల మధ్య మైత్రి పెంపొందడానికి దోహదం చేసిందని ఆయన శ్లాఘించారు.

సుఖ దాంపత్యజీవితం పొందండి
నపుంసకత్వము, స్తంభనష్టము, శీఘ్రస్ఖలనము, నత్యేక సుఖవ్యాధులకు ఉత్తమచికిత్సకు
సం బంధించండి. డా॥ రాయ్
(GOVT REGD)SexSpecialist
ఉదయం 8 నుండి 1.00 కు
సాయంత్రం 4 నుండి రా॥ 9-30 వరకు.
రాయ్ మెడికల్ హాల్
గాంధీనగర్, అలంకార్ టాకీస్ ఎదుట
విజయవాడ-3 Phone. 74658

తగ్గింపు! తగ్గింపు! తగ్గింపు!
10 పైసల నుండి 25 పైసలవరకు
మొట్టమొదటిసారిగా విజయవాడలో ప్రఖ్యాతిగాంచిన ప్రిన్స్ షోరూం వారి గొప్పతగ్గింపుధరలతో అమ్మకం ప్రారంభం!! (జపాన్ జార్జెట్, నెటెడ్ పిషాన్, వెల్వెట్ యిడర్, రూబీ పుతుయిల్స్, ఆఫ్ వాయిట్స్, గార్డన్, సైలక్స్, అర్గంజా కంబ్రిక్స్, మణిపూర్, తోడ్డి ప్రింటెడ్ చీరలు, మాధవరంజనీ చీరలు, పాప్లిన్ ప్రింట్, రూబీజార్జెట్ వస్త్రాలు, దుప్పట్లు మరియు, యిబ్బందిక్రొత్తరకములు త్రెయించబడుచున్నవి! త్వరపడండి!!
ప్రిన్స్ షోరూం 1980
బసెంట్ రోడ్. విజయవాడ.2.


మీ ప్రతి పంటపై పేనుబంక, పచ్చనల్లి, ఆకు ముడత మొదలైన పీల్చే పురుగుల సమస్య యున్నదా ?
వాటి నివారణకు
డిమెక్రాన్ 100

చల్లండి డిమెక్రాన్ 100 ఎకరాకి సరిపోవు మందు ఇతర మందుల కన్నా తక్కువ ఖర్చగును.
డిమెక్రాన్ 100 వృక్ష కణాల్లోకి చొచ్చుకొని పోయి పీల్చే పురుగులను హతమార్చును.
డిమెక్రాన్ 100 వర్షానికి కడిగి వేయబడదు.
అంత్రాక్‌నోస్, బ్లేక్ ఆర్ట్ లాంటి ఆకు మచ్చ తెగుళ్ళ నివారణకు ద్రావక రూపములో యున్న కుమాన్ L శిలేంద్ర నాశనిని వాడండి.
సీబా-గాయగీ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
అగ్రోకెమికల్స్ డివిజన్, బొంబాయి 400 020
RADEUS/CG-1/75
—: డిస్ట్రిబ్యూటర్లు :—
1. మెస్సర్స్ త్రిష కెమికల్ ఏజెన్సీస్, 8-24-24, మెయిన్ రోడ్, రాజమండ్రి.
2. మెస్సర్స్ శ్రీ రాజేశ్వరి ట్రేడర్స్, 27-23-238, గోపాలరెడ్డిరోడ్, విజయవాడ. బ్రాంచి : భీమవరం.
3. మెస్సర్స్ రేకా కార్పొరేషన్, దేశోద్ధారక భవన్, లాలీ బహదూర్ స్టేడియం, హైదరాబాద్.
4. మెస్సర్స్ టి. జి. లక్ష్మయ్యశెట్టి, ఆదోని.
5. మెస్సర్స్ జయ కెమికల్స్, 24-11-99. పట్నం బజార్, గుంటూరు.

తణుకు గ్రామ పంచాయతీ
టెండరు నోటీసు

Roc. No. 215/13 A² Dated 12-2-1975

ది. 28-2-1975 తేదీ సాయంకాలము 4.00 గంటలకు ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకు మరియు ఈ దిగువ తెల్పిన గార్డుస్టోన్సు సప్లయిచేయుటకు ఈ పంచాయతీ స్పెషల్ ఆఫీసరువారిచేగాని వారి అనుమతిపొందిన మరి యొకరిచేగాని సీలువేసిన టెండర్లు తీసుకొనబడి అదే రోజున సాయంకాలము గం. 4.30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఈ ఆఫీసు పని చేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావతు
		రు.	రు.
1.	10వ వార్డులో నల్లజర్లవారివీధికి బి.టి. మెకడం రోడ్డు వేయుట	20 000/-	500/-
2	1200 mm × 300 × 300 mm సైజు గార్డు స్టోన్స్ సప్లయి చేయుటకు	—	10/-

(సం) కె. లక్ష్మీపతిరావు,
స్పెషల్ ఆఫీసరు
గ్రామ పంచాయతీ, తణుకు.

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్
(రాష్ట్ర ప్రభుత్వ సంస్థ)
మిల్క్ పౌడరు ఫ్యాక్టరీ, విజయవాడ.
చిట్ టెండరు నోటీసు
"విల్లకల్లు-జగ్గయ్యపేట-దెందుకూరు-మధిర" రూటులో పాలు రవాణా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ప్రతి ట్రిప్పుయొక్క సుమారు దూరము 145 కి.మీ. నిబంధనలు మరియు షరతులు టెండరు ఫారములో ఇవ్వబడినవి. టెండరు ఫారముల కొరకు రు. 5-20 (అయిదు రూపాయల ఇరవై పైసలుమాత్రమే) చెల్లించి 20-2-1975 తేదీ ఉదయం గం॥ 11.00ల నుండి గం॥ 3.00లవరకు కార్యాలయం పని చేయు ఏ రోజునైనా జనరల్ మేనేజర్ మిల్క్ పౌడరు ఫ్యాక్టరీ, విజయవాడ వారి నుంచి పొందవచ్చును.
టెండర్లు తీసుకొనుటకు ఆఖరుతేదీ 21-2-75 సాయంత్రం గం॥ 3.00ల వరకు అయివున్నది. తిరిగి అదేరోజు సా॥ గం॥ 4.00లకు అప్పటికి హాజరు అయిన టెండరుదార్ల లేదా వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును.
మేనేజింగ్ డైరెక్టర్.

బాధ్యతలేకుండా భాగ్యవంతులు అయ్యేందుకు అవకాశం కల్గించేది జి. ఎస్. యు. కంటె ఇతర యూనిట్ ఏమున్నది.
నేడే మా 16 వ పరాశ్మజి గ్రూపులో చేరండి. మొదట మీరు చేయవలసినదల్లా మొదటి నెల రు. 22/- లు. తరువాత 19 నెలలు నెలకు రు. 19/- లు. 21 వనెల రు 11/- లకు అదనంగా రు 15/- లు పూర్తి స్కీము కొరకు లేదా రు 368/- లు చెల్లించాలి. పూర్తి చెల్లింపు సభ్యత్వం కొరకు రు. 368/- లు చెల్లించి దానిలో స్పెషల్ బోనసుగా రు. 30/- లు తగ్గించుకుని పూర్తి స్కీముకొరకు రు. 368/- లు చెల్లించాలి.
రు 22/- లు లేదా రు 368/- లు చెల్లించిన వెంటనే మీ శాశ్వత లక్కీ నెంబరు పాస్‌బుక్ వెంటనే వంపబడును అ నెంబరు స్కీము చివరివరకు వుంటుంది.
40 వేలకు పైగా పెద్ద బహుమతులు గెలుపొందటానికి 75 అవకాశాలు లేదా మీ సొమ్ము తిరిగి వాపసు ఆపైన రు. 100/- లు స్పెషల్ బోనసు.
పదహారవ పరాశ్మజి గ్రూపులో మామూలు వడ్డీపై సభ్యులందరకు ఋణ సౌకర్యాలు. మొత్తం ఋణం రు. 75,000/- లకు పైగా
వివరముల కొరకు సమీపమున గల మా ఏజెంట్లు లేదా బ్రాంచీలలో లేదా మాతో సంప్రతించండి. మేనేజింగ్ డైరెక్టరు: సుధాష్ ఆర్. దోషి. బొంబాయి-400026. పైనాన్షియల్ అడ్వయిజరు: మెస్సర్స్ కన్సరా అండ్ సన్స్. శ్రీ టి.డి. కన్సరా, ఎక్స్‌కస్టోడియన్ మరియు చైర్మన్
గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రై. లిమిటెడ్
హెడ్ ఆఫీసు : 518, కల్బాదేవి రోడ్, ఎడ్వర్డు టాకీస్ ప్రక్కన, బొంబాయి-400002. టెలిఫోనులు 310605 - 310533
గ్రామ్స్ : 'GUJRAT UNIT'
మీ సొమ్ముకొరకై ఈ అద్భుతమైన కొత్త పథకాలు జి.యస్.యు. ప్రకటించుచున్నది.

సంవత్సరమునకు 18% వడ్డీతో సభ్యులందరికీ ఋణ సౌకర్యాలు
మీ సొమ్ము వాపసు బ్యాంక్ చెక్ గ్యారంటీ చేయబడినది
75 మాసములవరకు బహుమతి గెలుపొందడానికి 40,000 మరియు ఎక్కువ అవకాశములు కలవు. లేదా మీ సొమ్ము వాపసు ఆపైన రు. 100/- లు
బాధ్యతలేకుండా భాగ్యవంతులు కండి
AJ/V
నేను మొదటినెల రు. 22/- లు చెల్లిస్తున్నాను ఆ తర్వాత 19 నెలలు నెలకు రు. 19/- లు. 21వ నెల రు. 19/- లు ఆపైన రు. 15/- లు లేదా రు. 368/- లు లేక దానికి రెట్లు రు..... చెల్లించగలను దయచేసి నా చిరునామాకు లక్కీ నెం. పాస్ బుక్ ఉచిత కానుక 16" హాండ్‌బాగ్ పంపండి.
పేరు..... అడ్రసు.....

కృష్ణాజిల్లా మరియు పశ్చిమగోదావరి జిలాలనుండి త్వరితగతి చర్యకు మా విజయవాడ ఆఫీసు (కొట్వారి బిల్డింగ్, బీసెంట్‌రోడ్, గాంధీనగరం, విజయవాడ (520003) వారికి పంపవచ్చును
1. దామరాజు రామారావు, విమల ఏజెన్సీస్, వెస్ట్రన్ స్ట్రీట్, ఏలూరు 2. డి. వి. రమణ, ప్రొప్రయిటరు శ్రీసత్యశాయి ఏజెన్సీస్. గోపాలపురం. కొవ్వూరు తాలూకా, 3, సిహెచ్ వెంకట నర్సమ్మ w/o సిహెచ్. వెంకటరత్న ముత్యాలు, మెనేజర్. స్టేట్‌బ్యాంకి ఆఫ్ ఇండియా. జువ్వలపాలెం, భీమవరం టౌన్. 4 సిహెచ్ వెంకటేశ్వరరావు c/o శ్రీనివాస ఫారం కానిబ్యుమెన్సి, నర్సాపురం. 5. మామిడి జగదీష్‌కుమార్. మురం స్ట్రీట్, పాలకొల్లు. 6. c/o వెంకటేశ్వర ట్రేడర్స్ మాన్యుఫాక్చరింగ్ కం. లాలాపేట. గుంటూరు. 7. జి కొడావతి, w/o గొవిందరాజుల పారసారథి కాలేజి మేనేజింగ్ స్ట్రీట్, శివశంకరపురం, కృష్ణలంక, విజయవాడ. 8. అయినాల రంగారావు c/o రంభా సుబ్బారావు పవరుపేట, ఏలూరు. 9. లక్ష్మీనారాయణ గణేష్ ఏజన్సీ, డీలర్స్ ఇన్ ఆల్ స్టేట్ లాటరీస్. బస్‌స్టాండ్ ఎదురుగా 10. కె. యం. గంగాధరరావు. పాడీ రైస్ మర్చంట్. భీమవరం 11. కొమన సత్యనారాయణ S/o సొమ్మన్న. 10 వ వార్డు, ములకలపోగయ్యవీధి నర్సాపురం 12 యం. శివరామయ్య టెంపిల్ స్క్వేరు, నర్సాపురం 13. పైండా భీమేశ్వరరావు c/o వెంకటేశ్వర బనియన్ స్టోర్సు మెయిన్‌రోడ్, కాకినాడ 14. జయప్రద ఏజన్సీస్ యం. ఆర్. ప్రసాదరావు డీలర్స్ సెంటరు. రాజమండ్రి-2 15. కె. వి. యస్. దీక్షితులు. రామచంద్రరావుపేట, తాడేపల్లిగూడెం.

హెచ్చరిక నోటీసు


నెం. ఎం. వై. ఎస్. 1867.
మా క్లయింట్ — దిగువర్న మింట్ సోప్ ఫ్యాక్టరీ గవర్నమెంట్ ఆఫ్ మైసూర్, పోస్టుబాక్స్ నెం 5331, బెంగుళూరు - 560055 వారి సబ్బుల విషయంలో ఎం వై.ఎస్.1867 నెంబరు క్రింద రిజిస్టర్ చెయ్యబడి, క్లాసు 3లో చేర్చబడి, పైన సూచించబడిన "మైసూర్ శాండల్‌సోప్" అను మాటలకల ట్రేడ్‌మార్క్‌కు రిజిస్టర్డు ప్రొప్రయిటర్లని ఇందుమూలంగా ప్రజలకు, వ్యాపారస్తులకు తెలియజేయబడుచున్నది
నీతిలేయమాలు లేని కొందరు 'శాండల్ సబ్బుల' వలెనే కనిపించేవిధంగా మోసంగా మా క్లైంట్ల హక్కులకు భిన్నంగా అటువంటి ట్రేడ్ మార్కునే పోలివున్న నకిలీ సబ్బులు తయారు చేసి మా క్లైంట్ల విశ్వాసమైన సబ్బులుగానే కనపడకుండ జేలామణి చేస్తున్నారని మా క్లైంట్లకు ఇటీవలనే తెలియవచ్చినది. సబ్బులందే అట్టపెట్టె మీది డిజైను, రంగు, పద్ధతిపైన, యీజమాన్యంపైన పేర్కొనబడిన మా క్లైంట్లదే అయివున్నందున ఎవరైనా వ్యక్తుల/లేదా వరంలు సదరు రిజిస్టర్డు ట్రేడ్ మార్కుచుట్టురంగులవిధానాన్ని అవరాలపొందికను జనరల్ గెటప్‌ను సబ్బులవిషయంలో ఉల్లంఘించినా, మా సరుకుగానే చెలామణీచేసినా, ఇమిటేట్ చేసినా సివిల్/క్రిమినల్ చర్యలు రెండూ కైకొనబడగలవు. కనుక అటువంటివట్టనిరుద్ధ మైనఇమిటేషన్‌లనుఉపయోగించకవలదనీ ఇందు మూలంగామరోసారి హెచ్చరించబడుచున్నది
(సం) ఎం ఆర్. లక్ష్మీనారాయణరావు,
రిజిష్టర్డు ట్రేడ్‌మార్క్స్ ఏజెంటు,
ది ఆల్ ఇండియా ట్రేడ్‌మార్క్స్ ఏజెన్సీ
విశ్వేశ్వరపురం, బెంగుళూరు-4
MCA/MSIL-WN

నైతిక విలువల పునరుద్ధరణకు కృషి

షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

కోటికోడ్, ఫిబ్రవరి 17— తన భవిష్యత్ కార్యక్రమాలు కేవలం జమ్మూ-కాశ్మీర్‌కు మాత్రమే పరిమితం అయివుండవని షేక్ అబ్దుల్లా పేర్కొన్నారు. రాజకీయమైన అధికారానికి' డబ్బుకు లొంగిపోయిన నైతిక విలువల పునరుద్ధరణకు తాను కృషి చేస్తానని ఆయన అన్నారు.

రాత్రి ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ తాను ఇన్ని రోజులుగా బోధిస్తున్నదానిపై అమలు చేయడానికి తాను కాశ్మీర్‌లో అధికారంలోకి రానున్నానని పేర్కొన్నారు.

ప్రస్తుత ఎన్నికల ఫలితాన్ని ఆయన వివరించారు. డబ్బున్నవ్యక్తి ఎన్నికలో గెలవవచ్చునని, సోషలిజం సూత్రాలకే ఇది విరుద్ధం అని అబ్దుల్లా పేర్కొన్నారు.

కొచ్చిన్, ఫిబ్రవరి 17— జయప్రకాశ్‌కు వ్యతిరేకంగాను, ప్రజాస్వామ్య రక్షణకు పార్టీ తలపెట్టిన ఉద్యమంలో భాగంగా విన్న కొచ్చిన్ నగరంలో కాంగ్రెసు ఆధ్వర్యాన బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె బరువా వాయకత్వం వహించారు.

అమెరికా చర్యపట్ల రాజ్యసభలో ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— రాజ్యసభలో నేడు కాంగ్రెసుకు, ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు బడ్జెటు సమావేశం తొలి రోజునే పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సరఫరా పునరుద్ధరణకు జరుగుతున్న ప్రయత్నాల పట్ల తమ తీవ్ర ఆందోళన తెలియజేశారు.

అమెరికా ప్రభుత్వం చర్యను "తీవ్రంగా నిరసిస్తూ సభవారు తీర్మానాన్ని ఆమోదించాలని వారు కోరారు.

సి. పి. ఐ. నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా మొట్టమొదటగా ఈ విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ ఇండియాతో పాకిస్తాన్ తన సంబంధాలను మెరుగుపరచుకొనడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ఆ దేశానికి ఆయుధాల సరఫరాను పునరుద్ధరించి, ఉపఖండంలో ఉద్రిక్తతను సృష్టించడానికి కుతంత్రం ఎన్నున్న అమెరికాకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసికొన గోడతున్న చర్య ఏమిటో తెలియజేయాలని కోరారు.

అమెరికాతో సంబంధాలను మెరుగుపరచుకొనడానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఇదివరకే దాదాపు 250 కోట్లదాల్ల విలువైన ఆయుధాలను సరఫరా చేసిందని చెబుతూ పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా పునరుద్ధరణ వల్ల ఉత్పన్నమైన రాజకీయ, సైనిక, ఆర్థిక సమస్యల గురించి సభలో సమగ్ర చర్చ జరపడానికి ప్రభుత్వం వెంటనే చొరవ తీసికొనాలని, అమెరికా ప్రభుత్వం చర్యను గర్హించాలని సి.పి.ఐ నాయకుడు విజ్ఞప్తి చేశారు.

దేశంలో పరిశ్రమలను నెలకొల్పడానికి అమెరికన్ గుత్త సంస్థలకు చేసిన ప్రతిపాదనలను విరమించుకోవాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ కృష్ణకాంత్ (కాంగ్రెసు) పాకిస్తాన్‌కు అమెరికన్ ఆయుధాల సరఫరా పునరుద్ధరణ తీవ్రమైన విషయమని, ప్రభుత్వ వివరాన్ని వివరిస్తూ సభలో ప్రధాని ప్రకటన చేయాలని కోరారు.

పార్లమెంటులో ఈ విషయాన్ని గురించి చర్చించి, అమెరికా ప్రభుత్వం చర్యను తీవ్రంగా నిరసించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎల్. కె. అద్వాని (జనసంఘం) కూడా పాకిస్తాన్‌కు అమెరికన్ ఆయుధాల సరఫరావల్ల నిరసన ప్రకటించారు.

కాశ్మీర్ విషయమై కేంద్ర ప్రభుత్వానికి, షేక్ అబ్దుల్లాకు మధ్య జరిగిన రహస్యపు ఒప్పంద వల్ల శ్రీ అద్వాని తన ఆక్షేపణ తెలియజేశారు.

కాశ్మీర్‌కు షేక్ అబ్దుల్లాను "వజీర్-ఇ-ఆజామ్"గా నియమించాలని నిర్ణయించినట్టు వెలువడిన వార్తగురించి ప్రస్తావిస్తూ, మన రాజ్యాంగం ప్రకారం దేశానికి ఒకే ప్రధాని వుండాలని, ఇద్దరు ప్రధానులు వుండడాన్ని మనము అంగీకరించకూడదని శ్రీ అద్వాని ప్రకటించారు.

కాశ్మీర్ సమస్యపై రేపు పార్లమెంటులో చర్చ జరపాలని శ్రీ అద్వానీ కోరారు.

శ్రీ రవిరాయ్ (బి. ఎల్. డి) అమెరికా చర్యగురించి సమగ్ర చర్చ జరపాలని కోరారు.

పాకిస్తాన్‌కు అయుధాల సరఫరా సమస్య రేపు సభలో సావధాన తీర్మానం రూపంలో ప్రస్తావనకు రానున్నదని, ఈ అంశాన్ని గురించి పరిశీలించిన తర్వాత సమగ్ర చర్చ జరిపే విషయమై తర్వాత నిర్ణయాన్ని తీసికొనగలమని సభాధ్యక్షుడు శ్రీ బి. డి. జెట్టి ప్రకటించారు



ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి రాష్ట్ర బడ్జెట్‌కు తుదిమెరుగులు దిద్దుతున్నప్పటి చిత్రం

హరియానా అసెంబ్లీ ఉపఎన్నికలు: రెండునియోజక వర్గాలలో కాంగ్రెసుకు ఓటమి

చండీఘర్, ఫిబ్రవరి 17— హరియానా శాసనసభకు జరిగిన మూడు నియోజక వర్గాల ఉపఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ఒక సీటును గెల్చుకోగా 'పీపుల్స్ క్యాండిడేట్స్" ఇద్దరు గెలుపొందారు.

నువా నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి అబీర్ అహ్మద్ ఎన్నికకాగా, నోరి నియోజకవర్గం నుంచి శ్రీ దేవి దయాళ్ తిరిగి ఎన్నికైనారు.

మెహమ్ నియోజకవర్గంనుంచి శ్రీహర్ స్వరూప్ బోరాకాంగ్రెసు అభ్యర్థిని ఓడించి ఎన్నికైనారు.

నువా నియోజకవర్గం

చండీఘర్, ఫిబ్రవరి 17— నువా శాసనసభ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి అబీర్ అహ్మద్ విజయం సాధించాడు.

ఇండిపెండెంటు అభ్యర్థిని 13 వేల ఓట్ల ఆధిక్యతతో ఓడించాడు

శ్రీ అబీర్ అహ్మద్‌కు 33007 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సర్దార్ ఖాన్‌కు 20,000 ఓట్లు వచ్చాయి

చిన్నరేవుల అభివృద్ధి : కేంద్ర మంత్రి సూచన

విశాఖపట్నం, ఫిబ్రవరి 17— బోర్డు ముగింపు సమావేశంలో కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎం. త్రివేది ప్రసంగిస్తూ, చిన్నరేవుల అభివృద్ధికి పూర్తిగా సహాయం చేయాలన్న విధానం కాని, మరే విధానాన్ని అయినా కేంద్రం పరిశీలిస్తుందని చెప్పారు.

మహిళల క్రికెట్ టెస్ట్

114 పరుగులకు ఇండియా ఆలౌట్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 17— ఇక్కడ జరుగుతున్న రెండవ స్త్రీల క్రికెట్ టెస్టులో ఇండియా జట్టు నేడు ఆరవ రోజున టీ విరామ సమయానికి ఒక అరగంట ముందుగా రెండవ ఇన్నింగ్స్‌లో 114 పరుగులు చేసి ఆలౌట్ అయింది, ఆస్ట్రేలియా ఈ పోటీలో గెలుపొందాలంటే 10 గంటలలో 141 పరుగులు చేయవలసి వుంది.

214 పరుగులకు వెస్టిండీస్ ఆలౌట్

లాహోరు, ఫిబ్రవరి 17— ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో నేడు మూడవరోజున లంచ్ సమయానికి తరువాత వెస్టిండీస్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 214పరుగులు చేసి ఆలౌట్ అయింది.

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్‌లో 199 పరుగులు చేసింది.

విజయవాడ వాలీబాల్

దక్షిణ మధ్య రైల్వేకు ఛాంపియన్ షిప్

విజయవాడ, ఫిబ్రవరి 17— ఇక్కడ ముగిసిన వాలీబాల్ పోటీలో సూరిడ్డి రామప్రభమ్మ మెమోరియల్ ట్రోఫీని దక్షిణ మధ్యరైల్వే (సికిందరాబాదు) జట్టు గెలుచుకున్నది. మద్రాసుకు చెందిన స్టేట్ బ్యాంకు జట్టును 15-9, 15-3 స్కోరుతో దక్షిణమధ్య రైల్వే ఓడించింది.

లీగ్ పద్ధతిన జరిగిన ఈ టోర్నమెంట్‌ను మహాత్మా కల్చరల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వహించింది.

స్త్రీల విభాగంలో పశ్చిమబెంగాల్ జట్టు విజేతలు కాగా, ఆంధ్రప్రదేశ్ జట్టు నిన్న కోయంబత్తూరు జట్టును 15-8 12-15, 15-9, 15-13 స్కోరుతో ఓడించి రన్నర్స్‌గా వచ్చింది.

నిన్న చివరి రోజున, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ వాలీబాల్ క్రీడాకారుడు శ్రీ వి హెచ్. బుచ్చిరామయ్యకు సన్మానం జరిపారు.

విజేతలకు బహుమతులను శ్రీమతి సూరెడ్డి రంజన్ అందజేశారు. ముఖ్య అతిథిగా విజయవాడ మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ జి.వి. రావు పాల్గొన్నారు.

పత్రికా సంపాదకుడు శ్రీ వర్గీస్ సర్వీసుల రద్దు వివాదం

ఢిల్లీ హైకోర్టు కొత్త ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— "హిందూస్థాన్ టైమ్స్" పత్రికా సంపాదకుడు శ్రీ డొరి వర్గీస్ సర్వీసుల రద్దు ఉపయుక్తమైన చేసిన ఫిర్యాదును విచారణ జరపడానికి ప్రెస్ కౌన్సిల్‌కుగల అధికారాలను సవాలుచేస్తూ ఆ సంస్థ చెయిర్మన్ శ్రీ కె కె బిర్లా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను పరిశీలించే వరకు యథాస్థితిని కొనసాగించవలసిందిగా నేడు మేనేజిమెంటును ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచి ఆదేశించింది.

జనవరి 31వ తేదీన న్యాయమూర్తులు శ్రీ ఆర్.ఎస్. అగర్వాల్ శ్రీ హెచ్.ఎల్. ఆనంద్‌లు మంజూరు చేసిన స్టేఆర్డర్ గడువు నేటితో పూర్తిఅయింది.

ప్రధానన్యాయమూర్తి శ్రీ టి పి ఆర్. కాశ్యాపారి, న్యాయమూర్తి శ్రీ ఎస్. సి. ధాధా నేడు కొత్త ఉత్తర్వును జారీచేస్తూ, రిట్ పిటిషన్ విచారణను మార్చి 10 వ తేదీ వరకు వాయిదావేశారు. ఈ కేసు విచారణను వాయిదావేయాలని పిటిషనర తరపు న్యాయవాది ప్రతివాదులైన ఇండియా ప్రెస్‌కౌన్సిల్, శ్రీ వర్గీస్‌లు సంయుక్తంగా కోరారు

శ్రీ వర్గీస్ సర్వీసుల రద్దు విషయమై "హిందూస్థాన్ టైమ్స్" పత్రికకు చెందిన జర్నలిస్టుల కమిటీ ప్రతినిధిని విచారణ జరపడానికి ప్రెస్ కౌన్సిల్‌కుగల అధికారాన్ని శ్రీ బిర్లా ఎన రిట్ పిటిషన్‌లో సవాలు చేశారు

అర్. ఎస్. ఎస్. నిషేధం యత్నం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— ఆర్. ఎస్. ఎస్ ను నిషేధించడానికి ప్రభుత్వం చేసే ఎట్టి ప్రయత్నాన్ని అయినా సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న గట్టిగా నిరసించారు.

ప్రతిపక్షనాయకులతో చర్చల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్. ఎస్. ఎస్. ను నిషేధించడానికి జరిగే ఎట్టి ప్రయత్నాన్ని అయినా ప్రతిపక్ష నాయకులు నిరసించాలని అన్నారు.

ఎన్నికల సంస్కరణలపై వివిధ పక్షాలతో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— "సంపూర్ణ విప్లవం, అవినీతి నిర్మూలన చేపట్ట" ప్రజల మనోభిప్రాయాలను మలహీనపరచడానికి కొన్ని వర్గాలవారు అన్ని విధాల కృషి చేస్తున్నారని రాష్ట్రపతి విమర్శించారు

పెక్కు రంగాలలో సంస్కరణలను ప్రవేశపెట్టవలసిన అవశ్యకతను ప్రభుత్వం గుర్తించిందని అన్నారు

సరైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా ప్రస్తుత వ్యవస్థను లేదా పద్ధతులను విచ్ఛిన్నంచేయడంవలన దేశ సుస్థిరతకు, ప్రగతికి హానికలుగుతుందని రాష్ట్రపతి హెచ్చరించారు.

పాకిస్తాన్ చర్యలు

అయుధాల పునరణకు పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించి, ఈ చర్యవలన ఉపఖండంలో సుస్థిర శాంతి స్థాపనకు హానికరమని అన్నారు

ఇరుగుపొరుగు దేశాలతో సంబంధాల పెంపుదలకు ఇండియా కృషిని వివరించారు.

ఉపఖండంలో సాధారణపరిస్థితి పునరుద్ధరణకు కొనసాగుతున్నకృషికి అంతరాయం

విద్యారంగంలో సంస్కరణలు

విద్యారంగంలో సంస్కరణలను గురించి రాష్ట్రపతి ప్రస్తావించారు. ఈ రంగంలో సంస్కరణలు తీసుకురావడానికి ప్రజలు సహకరించాలని అన్నారు

సిక్కింలో ప్రజాస్వామ్య వ్యవస్థ

సిక్కిం ప్రజల ప్రజాస్వామ్యయుతమైన లక్ష్యాల క్రమంగా నెరవేరుతున్నందుకు సిక్కిం ప్రజలను రాష్ట్రపతి అభినందించారు. సిక్కిం ప్రజలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం యివ్వడానికి రాజ్యాంగ సవరణను ఆయన వివరించారు.

ఇండియా, భూటాన్‌ల మధ్య సంప్రదాయకంగా వున్న స్నేహసంబంధాలు మరింతగా పటిష్టం కావడానికి 1974 డిసెంబర్‌లో భూటాన్ రాజు ఢిల్లీ సందర్శన దోహదం చేసిందని అన్నారు.

బంగ్లాదేశ్‌తో సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవడాన్ని రాష్ట్రపతి వివరించారు. కచ్చాతీవు సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడంతో ఫలితంగా అఫ్ఘనిస్తాన్ సద్దుతుకల ప్రతిఎత్తమైన జాతీయ ఆకాంక్షలకు ప్రతిస్పందించి నాయకులను అరెస్టు చేశారు

పాకిస్తాన్‌ను విచ్ఛిన్నం చేయడానికి గతంలో బెలూచిస్తాన్‌లో ప్రయత్నించి అఫ్ఘనిస్తాన్ విఫలమైందని, వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో కూడా విచ్ఛిన్నకర శక్తులను ప్రభుత్వం అణచివేయగలదని శ్రీ అయ్యూమ్‌ఖాన్ అన్నారు

అఫ్ఘనిస్తాన్‌పై పాకిస్తాన్ దాడి చేయబోదని, అఫ్ఘనిస్తాన్ దాడి జరిపితే మాత్రం సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ఆయన చెప్పారు

అఫ్ఘనిస్తాన్‌తో మైత్రి సంభవిస్తే, ఇండియా సోవియట్ యూనియన్‌ల వైఖరి ఎలా వుంటుందని భావిస్తున్నారని ప్రశ్నించగా, ఇందువల్ల ఆందోళన చెందవలసిన అవసరంలేదని ఆయన అన్నారు.

మాస్కోతో సంబంధాలు గణనీయంగా మెరుగుపడ్డాయనీ, కాశ్మీర్‌పై విభేదాలు వున్నప్పటికీ, ఇండియాతో కూడా సంబంధాలు మెరుగుపడుతున్నాయని అయ్యూమ్ ఖాన్ అన్నారు.

ఇండియా ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— ఉపఖండంలో శాంతికి విఘాతం కలిగించే విధంగా, అఫ్ఘనిస్తాన్ - పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్తత ప్రబలబోదన్న ఇండియా ఆశాభావాన్ని అభిజ్ఞవర్గాలవారు వ్యక్తం చేశారు.

అఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు మహ్మద్ దావూద్ వచ్చే నెలలో ఇండియాలో జరపనున్న పర్యటనకు సరిహద్దు ఉద్రిక్తత సమస్యకు సంబంధం వున్నదా అన్న ప్రశ్నకు సమాధానంగా ఈ ఆశాభావం వ్యక్తమైంది సరిహద్దు ఉద్రిక్తతకు ఆయన పర్యటనకు సంబంధంలేదని వారు అన్నారు.

ఈజిప్టుకు రష్యాచే మిగ్ విమానాల సప్లయి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 17— సోవియట్ యూనియన్ ఓడలో మిగ్-23 సూపర్ సానిక్ ఫైటర్ విమానాలను ఈజిప్టుకు పంపించినట్టు న్యూస్‌వీక్ నిన్న వ్రాసింది.

కడచిన ఏప్రిల్‌లో అయుధాల సప్లయిని నిలిపివేసిన తరువాత రష్యా ఇంత పెద్ద ఎత్తున ఈజిప్టుకు అయుధాలు పంపడం ఇదే మొదటిసారి అనికూడా ఆ పత్రికవ్రాసింది.

విజయవాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 17— అంతర్జాతీయ మహిళా సంవత్సర ప్రారంభోత్సవం నిన్న సాయంత్రం ఇక్కడ శ్రీ సేవాసదనంలో శాసనసభ్యుడు శ్రీ దమ్మాలపాటి రామారావు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు.

మహిళా విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీమతి మైత్రి, బిషప్ హజయ్య హైస్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఉమా జయకుమార్, భారత మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి చంద్రవదన, శ్రీమతి ప్రేమలాజరస్ సభలో ప్రసంగించారు.

సేవాసదన బాలికలు డాన్సు, దేశభక్తి గేయాలను పాడారు.

సేవాసదన శ్రీ శివ సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి కృష్ణవేణి వందన సమర్పణ చేశారు

కేంద్రమంత్రి ఖురేషి మధ్యవర్తిత్వం

జుమా మసీదు ఇమామ్, ఢిల్లీ వాక్ప్ బోర్డుకుగల ఎ భేదాలపై

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— రాజధానిలో ఈ నెల రెండవ తేదీన అల్లర్లకు కారణమైన ఇమామత్ సమస్యతో సహా, జుమా మసీద్ ఇమామ్ సయ్యద్ అబ్దుల్లా బుఖారీకి, ఢిల్లీ వాక్ప్‌బోర్డుకు వున్న అన్ని ఎదాన సమస్యలు పరిష్కారానికి రైల్వేశాఖ సహాయ మంత్రి మహ్మద్ షఫీ ఖురేషి మధ్యవర్తిగా వ్యవహరిస్తారు, మధ్యవర్తిగా శ్రీ ఖురేషి పేరును శ్రీ బుఖారీ సూచించారు ఈ సూచనకు ఢిల్లీ వాక్ప్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. హెచ్. బెర్నీ అంగీకరించారు.

తాము మధ్యవర్తిత్వం నెరపవలసిన సమస్యల గురించి ఇంకా తుది నిర్ణయం జరగలేదని ఖురేషి విలేకరులకు చెప్పారు. ఈలోగా, అబ్దుల్లా బుఖారీని విడుదల చేయవలసిందిగా ఢిల్లీ పాలక సంస్థను తాము కోరినట్టు ఆయన తెలిపారు.

అయితే ఇమామ్‌ను బుఖారీతంగా ఎప్పుడు విడుదల చేసేది చెప్పేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నరు క్రిషన్‌చంద్ నిరాకరించారు. విలేకరుల సమావేశంలో ఆయన కూడా పాల్గొన్నారు

శ్రీ ఖురేషి నేడు ఢిల్లీలో ఇమామ్‌ను కలుసుకున్నారు.

ఇలా వుండగా, ఇమామ్ నిర్బంధాన్ని సమర్థించేలా ఆయన బంధువు నేడు ఢిల్లీ హైకోర్టులో రిట్ దాఖలు చేశారు. ఆయనను నిర్బంధించడం అక్రమమని పిటిషన్‌లో పేర్కొన్నారు.

యడ్లపాలెం గ్రామంలో దొంగ కరెన్సీ పట్టివేత

చోడవరం, ఫిబ్రవరి 17— విశాఖ జిల్లా చోడవరం తాలూకా వారాడ శివారు యడ్లపాలెంలో యడ్లదెముడు ఇంట్లో పోలీసులు ఇటీవల తొమ్మిది దొంగ నూరు రూపాయల నోట్లను పట్టుకొన్నట్లు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియచేశారు.

సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణారావు, ఆయన సిబ్బంది, కొయ్యూరు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ డి. ఆదినారాయణ సహాయంతో ఆ ఇంటిపై దాడిచేసి ఈ దొంగనోట్లను పట్టుకొన్నారు. ముద్దాయిని అరెస్టుచేసి, కేసు దర్యాప్తు చేస్తున్నారు. గత ఆరు నెలలనుంచి కొయ్యూరు ప్రాంతంలో దొంగ నోట్లు చలామణి ఎక్కువగా ఉన్నట్టు తెలియచున్నది.

గోవాడ సంతదార ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఒక కూలి దొంగ అయిదు రూపాయల నోటు మార్చడానికి ప్రయత్నించినప్పుడుకూడా పట్టుకొన్నట్టు పోలీసులు తెలియజేశారు.

విజయవాడలో నేటి సినిమాలు

విజయా	—	పండంటి సంసారం
కనకదుర్గ	—	భోలేషంకర్లు
వినోదా	—	జమిందారుగారి అమ్మాయి
లక్ష్మీ	—	శ్రీ రామాంజనేయ యుద్ధం
అప్సర	—	దేవుడు చేసిన పెళ్ళి
హైందవ	—	రామయ్యతండ్రి
మైనక	—	బేనామ్
ఊర్వశి	—	పరివర్తన
రామా	—	చదువు-సంస్కారం
అలంకార్	—	ప్రేమనగర్
దుర్గాకళామందిరం	—	యశోదకృష్ణ
రాజకుమారి	—	రాసిల్లారుగారి అమ్మాయి
సరస్వతి	—	ఎవరికివారే-యమునాతీరే
మారుతీ	—	మంచిమనుషులు
శేషమహల్	—	రోటి
శ్రీనివాస	—	విప్పులాంటి మనిషి
లీలామహల్	—	వోమైనహీ
నవరంగ్	—	చోర్ చోర్
వెంకటేశ్వర	—	A Man called a Men
దుర్గామహల్	—	మనుషుల్లో దేవుడు
మోహన్‌దాస్ చిత్ర మందిర్ (పటమట)		మొగుడా-పెళ్ళామా

అఫ్ఘనిస్తాన్ ప్రభుత్వానికి పాకిస్తాన్ హెచ్చరిక

రావల్పిండి, ఫిబ్రవరి 17— పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో "జోక్యం" చేసుకోవడాన్ని అఫ్ఘనిస్తాన్ విరమించుకొనకపోతే పాకిస్తాన్ ప్రతీకార చర్య గైకొనకతప్పదని అంతరంగిక వ్యవహారాల మంత్రి అబ్దుల్ అయ్యూమ్‌ఖాన్ నేడు హెచ్చరించారు.

మూడునెలలపాటు వాయవ్య సరిహద్దు రాష్ట్రాన్ని కేంద్ర పరిపాలన కిందకు తీసుకొనే నిర్ణయం అనంతరం, అయన పెషావర్‌లో పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఈ హెచ్చరిక చేశారు.

సరిహద్దు రాష్ట్రంలో విచ్ఛిన్నకర శక్తులను, ఛాందసులను అఫ్ఘనిస్తాన్ ప్రోత్సహిస్తున్నదని ఆయన ఆరోపించారు.

ఈ రాష్ట్రంలో ఇటీవల బాంబు ప్రేలుడులో ఒక మంత్రి చనిపోయారు. దీని

చైనాలో రాజకీయ క్షాళన కార్యక్రమాలు: పీపుల్స్ డైలీ వివరణ

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 17— సోషలిజం నుంచికమ్యూనిజంవైపుకు జరిగే పరివర్తనామశీలకమైన సుదీర్ఘ కాలంలోపల పెక్కు విప్లవాత్మకమైన క్షాళన కార్యక్రమాలు అవసరమని ఇటీవల ప్రాసిన సంపాదకీయంలో పీపుల్స్ డెయిలీ పేర్కొన్నది.

"బూర్జువాలపై కార్మికవర్గం నియంతృత్వం వహించాలి" అన్న శీర్షికతో ఒక సంపాదకీయంవ్రాస్తూ, లీషావ్-చీ (మాజీ అధ్యక్షుడు), లిన్ పియావో (మాజీ రక్షణ మంత్రి) వంటి బూర్జువా కేంద్రాలను ధ్వంసం చేసిన తర్వాతకూడా, బూర్జువాల హక్కులు, వారి ప్రభావం, అవినీతి ఇంకా చైనాలో వున్నదని అంగీకరించారు.

దీని ఫలితంగా పార్టీ సభ్యులు, కార్మికులు, కార్యాలయాల సిబ్బంది మేధావులు, చిన్న తరహా ఉత్పత్తిదారులలో ఒకవర్గం నుంచి కొత్త బూర్జువాశక్తులు తలయెత్తవచ్చునని సంపాదకీయం హెచ్చరించింది.

కార్మిక వర్గంతోను, ఆఫీసు సిబ్బందితోను కూడా బూర్జువా జీవన విధానాన్ని అనుసరించేవారువున్నారని, వీరివల్ల సిద్ధాంతపరంగా వర్గపోరాటం మరింత క్రమతకు కూడుకున్నది. క్లిష్టమైనదిగాను వుండగలదని సంపాదకీయం పేర్కొన్నది. ఈ సంపాదకీయాన్ని నవ చైనా వార్తా సంస్థ నేడు విడుదల చేసింది.

మండుగుండు సరఫరా

అమెరికాకు ఇథియోపియా విజ్ఞప్తి

ఆడిస్ అబాబా, ఫిబ్రవరి 17— ఎరిట్రియన్ గెరిల్లాలతో జరుగుతున్న ఘర్షణలో తనకు అత్యవసరంగా మందుగుండు సామగ్రిని విమానాల ద్వారా వంపవలసిందిగా ఇథియోపియన్ సైనిక ప్రభుత్వం అమెరికాను అభ్యర్థించింది.

ఈ అభ్యర్థనపై ఒక నిర్ణయం గైకొనే నిమిత్తం విదేశాంగ మంత్రి కిసింజర్‌ను పంపినపుడు, ఆయన చేసే నిర్ణయంపై ఇథియోపియాతో అమెరికా సంబంధాలు ఆధారపడి వుంటాయి.

మందుగుండును సరఫరా చేయడానికి అమెరికా నిర్ణయిస్తే, సిరియాను వ్యతిరేకం చేసుకోక తప్పదు. సిరియా ఎరిట్రియన్ తిరుగుబాటుదారులకు సరఫరాలు అందజేస్తుంది అంతేకాక, ఎథియోపియాలో కొనసాగుతున్న ప్రయత్నాలలో సిరియాను పాలుపంచుకోవలసి వున్నది.

ఆయుధాల సరఫరా

ఇజ్రాయిల్ ఆందోళన

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 17— ఇజ్రాయిల్ ఆయుధాలు సరఫరా చేసే దేశాలు ఈ ప్రాంతంలో సమతుల్యతను దెబ్బతీసే విధంగా ఆయుధాలు సరఫరా చేయకుండా చూడాలని ఇజ్రాయిల్ కోరుతుంది.

ఈ ప్రాంతంలో సమతుల్యతను దెబ్బతీసే విధంగా ఆయుధాలు సరఫరా చేయకుండా చూడాలని ఇజ్రాయిల్ కోరుతుంది.

1974-75 లో 494.80 కోట్ల ఋణం సేకరణ: రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— ప్రజలనుంచి 1974-75 సంవత్సరంలో 494 80 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఋణంగా స్వీకరించింది.

క్రితం డిసెంబరులో ప్రభుత్వం సేకరించిన ఋణాలపై ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి సుశీలా రోహాటగి నేడు రాజ్యసభలో ఈప్రకటనచేస్తూ, బడ్జెట్‌లో అంచనా వేసిన 498 36 కోట్ల కుగాను ఈ మొత్తం సేకరించినట్టు చెప్పారు.

1974 జూలై, నవంబరు, డిసెంబరులలో మూడు ఋణాలు సేకరించారు. మూడవసారి సేకరించిన ఋణం 15 కోట్లకు మించి వసూలైనదని 78.10 కోట్లు వసూలైందని మంత్రి తెలిపారు.

వివాహ మహోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 17— స్థానిక ప్రభుత్వ అనుపత్రి సూపరింటెండెంటు శ్రీ ఆర్. గోవిందరాజులునాయుడు కుమార్తె సౌభాగ్యవతి మాధవికి, లేటు శ్రీ వద్దూరి రాము కుమారుడు చిరంజీవి ప్రభాకరికు మొన్న ఇక్కడ కన్యాదాత వివాహంలో వైభవంగా వివాహం జరిగింది వివాహానికి పలువురు అధికార, అనాధికారులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

1975-76 వార్షిక ప్రణాళికలో పంటల పథకాలకు నిధులు

13 కోట్ల 50 లక్షల మేరకు ప్రణాళికా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— పంటలకు సంబంధించిన కేంద్రప్రభుత్వం ప్రోత్సాహంతో అమలు జరిగే పథకాలకై 1975-76 వార్షిక ప్రణాళికలో 13 కోట్ల 50 లక్షల రూపాయలను పథకాలకు ప్రణాళికాసంఘం ఆమోదించింది.

ఈ మొత్తం 1974-75 సంవత్సరంలో ఆమోదించిన మొత్తం 13 కోట్ల 51 లక్షలు కాగా ఈ వార్షిక ప్రణాళికకు ఆమోదించిన మొత్తం కొంత తక్కువగానే వుంది

అసలే ద్రవ్యం విలువ తగ్గిపోయిన పరిస్థితులలో నిధులలో కోత ఎంత తక్కువగా వున్నా కేంద్ర ప్రభుత్వ పథకాలకు, కేంద్రం ప్రోత్సహించే పథకాలకు తీవ్రమైన దెబ్బ తగులుతుందని వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆందోళన పడుతున్నది.

ఈ కోతవల్ల దెబ్బతిన్న పథకాలలో సాంద్ర కాయ ధాన్యాల ఉత్పత్తి కార్యక్రమం, జనవనర ఉత్పత్తి పథకాలు వున్నాయి

చెరకు నూనె గింజల ఉత్పత్తి పథకాలకు మాత్రం ఎక్కువ నిధులు కేటాయించాయి.

మధ్యప్రదేశ్‌లో త్వరలో ఆందోళన

శ్రీ ఠాకూర్ బంగ్ అంచనా

ఇందోర్, ఫిబ్రవరి 17 — అనుకొన్న వ్యవధికంటె ముందుగానే మధ్యప్రదేశ్‌లో వీహారీ తరహా ఆందోళన ప్రారంభం కాగలదని ప్రొఫెసర్ రాకూర్ బంగ్ నేడు ప్రకటించారు.

ఆయన నేడిక్కడ ప్రెస్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ మధ్యప్రదేశ్ వర్యటనలో ప్రజలకు పరిష్కారం కాని సమస్యలతో అసంతృప్తులై వున్నట్టు, అవి ఉగ్రరూపం ధరించే సూచనలు కన్పించినవని, అందువల్ల తనకు అలాంటి అభిప్రాయం కల్గిందని అన్నారు.

ట్రక్కు ప్రమాదంలో ఐదుగురి మృతి

జలంధర్ సమీపంలో

జలంధర్, ఫిబ్రవరి 17— వివాహ బృందం ప్రయాణిస్తున్న ట్రక్కు ఒకట

రాష్ట్ర ప్రజలకు ఒక విజ్ఞప్తి

మన రాష్ట్రంలో ఈ ఏడు జనవరి 1 వ తేదీ నుండి భూ సంస్కరణలు అమలు జరుగుతున్నాయి 1973 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (భూకమతాల గరిష్ఠ పరిమితి) చట్టం—అంటే 1973 సంవత్సరపు 1 వ చట్టం—అనాటినుండి అమల్లోకి వచ్చింది.

ఈ చట్టంలోని 3 (1) వ సెక్షను ప్రకారం, 1971 జనవరి 24 వ తేదీన గాని తరువాతగాని జరిపీచేయబడిన లేక ఒక ట్రస్టు ఏర్పాటుచేయబడిన భూమిలో నహా 1975 జనవరి 1 వ తేదీనాటికి 10 ఎకరాల మాగాణి లేక 25 ఎకరాల మెట్ట భూమికి మించిన భూమి విస్తీర్ణం కలిగివున్న ప్రతివ్యక్తి లేక కుటుంబ యూనిట్, ఎకటించబడిన రోజే లాయకు 30 రోజులలోగా, లేదా ప్రభుత్వ ప్రకటన ద్వారా పొడిగించబడిన గడువులోగా తమ భూమి వివరాలను ట్రిబ్యునల్ ముందు ప్రకటించుకోవాలి 1974 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (భూకమతాల గరిష్ఠ పరిమితి) నిబంధనలలో నిర్ణయించిన 1 వ ఫారం రూపంలో ఈ ప్రకటన జరిగాలి. ఈ విధంగా ప్రకటించు గడువును ప్రభుత్వం వారు 1975 ఫిబ్రవరి 28 వ తేదివరకు పొడిగించారు. ఈ పొడిగింపు ఉత్తర్వు 28-12-1974 తేదీ గల అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడింది.

24 (1) సెక్షన్ ప్రకారం ఏ వ్యక్తి అయినా ఉద్దేశపూర్వకంగా, తగిన కారణాలు లేకుండా ఈ విధంగా తమ భూకమతాల వివరాలను ప్రకటన చేయని పక్షంలో రెండేండ్ల వరకు జైలుశిక్ష, లేక రెండువేల రూపాయల జుర్మానాకుగానీ, లేక ఈ రెండు శిక్షలకుగానీ పాత్రులవుతారు.

భూకమతాల వివరాలు ప్రకటించవలసినవారు ఎక్కువ భాగం పల్లెసీమల్లో వుండేవారు గనుక వారికి బాగా తెలియగలందులకై ఈ ప్రకటన చేయబడింది

వెంటనే గడువులోగా, అందరూ ఈ వివరాలు ప్రకటించవలసిందిగా విజ్ఞప్తి

ఆం.ప్ర. ప్ర. సమాచార, పౌరసంబంధశాఖ, హైదరాబాదు

218/Advt/75/13.2.75

గుడివాడ మునిసిపాలిటీ

టెండరు ప్రకటన

E I 1429/75/12-2-75

ఈ క్రింద తెలిపిన పనులకు కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరుచే నిర్ణీత ఫారములో సీలువేసిన టెండర్లను ది 4-3-75 సా॥ 4-00 గంటల వరకు స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు సా॥ 4-30 గంటలకు మునిసిపల్ ఆఫీసులో కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుగారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని తెరువబడును. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనను అంగీకరించుటకు కొనివ్వుటకు సంపూర్ణ అధికారము కలదు. టెండరు ఫారములను ప్రతి పని కెదురుగా తెలిపిన మొత్తమును మునిసిపల్ ట్రెజరీలో డి.26-2-75 లోపున చెల్లించి టెండరు పెడ్యూల్సు పొందవచ్చును. సదరు సొమ్ము తిరిగి ఇవ్వబడదు. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసులో పొందవచ్చును. సదరు టెండర్లు దరిఖాస్తు చేయువారు ముందుగా 1975-76 సం॥లో కంట్రాక్టరుగా రెన్యూలు చేయించుకొనవలయును. అట్లు చేయని ఎడల వారి టెండర్లు పరిశీలింపబడవు.

క్ర. సం.	పని పేరు	అంచనా మొత్తం	ఎస్టిమేటు మొత్తం	టెండరు ఫారము ఖరీదు	డిపాజిట్	పూర్తి చేయవలసిన కాలము
1.	శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ హైస్కూలు ఉత్తర భాగమున 21 షాపుల నిర్మాణము కొరకు.	రు. 7150/-	రు. 7150/-	రు. పై. 31-20	డి.	9 మాసములు
2	శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ హైస్కూలు ఉత్తర భాగమున 5 షాపుల నిర్మాణము కొరకు.	1700/-	1700/-	31-20	డి.	6 మాసములు

(సం) సి. ఎస్. రాజశేఖరన్,
కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు.

కందుకూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

Roc. No. 214/74-A1 dated 13-2-75

ప్రకాశం జిల్లా కందుకూరు గ్రామ పంచాయతీలో ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకుగాను సిద్ధ పేయబడిన పెండర్లు కందుకూరు గ్రామ పంచాయతీ ఆఫీసులో తే 24-2-75 దీ సాయంత్రం 4-00 గంటల వరకు స్వీకరింపబడి అదే దినమున 4-30 గంటలకు హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు దారుడు ఈ గ్రామ పంచాయతీలో రిజిస్టరు కంట్రాక్టరుదారుడై యుండవలయును. టెండరుతోపాటు దరావత్తు చెల్లించిన రశీదు జతచేయవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన దరావత్తు
1.	గ్రామ పంచాయతీ పార్కులో రీడింగు రూము కట్టు పని	రూ. 4990-00	రూ. 250-00
2.	గ్రామ పంచాయతీ పార్కులో గ్రంథాలయము కట్టు పని	4990-00	250-00
3.	యానాది కాలని నుండి పెటర్నరీ హాస్పిటల్ వరకు రోడ్డు వేయుట	3700-00	185-00
4.	నందావారి వీధికి మెటలు వేయుట	2150-00	110-00
5.	గాంధీ నగరు నుండి బృందావనం పోపు రోడ్డు కలపుటకు రోడ్డు వేయుట	2000-00	100-00
6.	కనుమళ్ళవారి వీధికి మెటలు వేయుట	2000-00	100-00
7.	తూర్పు సాలెపాళెం నుండి మూలపల్లి వరకు రోడ్డు వేయుట	2400-00	120-00
8.	కాళిదాసువారి వీధికి మెటలు వేయుట	3300-00	165-00
9.	దారంవారి వీధికి మెటలు వేయుట	1950-00	100-00
10.	బాకలికుంట లోతుచేయుట	4000-00	200-00
11.	అమలనాథుని పాళెం వీధిమెటలు వేయుట	2100-00	105-00
12.	బండపాళెం వీధికి మెటలు వేయుట	3100-00	155-00
13	అమలనాథుని పాళెం నుండి బాకలిపాళెం పోపు రోడ్డుదు రోడ్డువేయుట	1100-00	60-00
14.	2వ వార్డు వడ్డపాలెంలో బావిని త్రవ్వుట	4990-00	250-00
15.	బస్సుస్టాండు ఎదిరా లెవలు చేయుట	4990-00	250-00
16.	పాత పోలీసు లైనువద్ద కల్వర్టు కట్టడం		
17.	పంచాయతీ ఆఫీసుకు మైనరు రిపేర్లు చేయుట	4990-00	250-00
18.	పాత పోస్టాఫీసు రోడ్డునుండి ఖాదరీ మెహిద్దీన్ ఇంటివరకు డ్రెయిను కట్టుట	4990-00	250-00

(సం) డి. వెంకటేశ్వర్లు. B.A.
కార్యనిర్వహణాధికారి,
గ్రామ పంచాయతీ, కందుకూరు.

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా గుంటూరులో జరిగిన మహిళా దినోత్సవంలో ప్రసంగిస్తున్న విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు

ధవళేశ్వరం ఆనకట్ట మరమ్మతులు

ట్రాఫిక్ గురించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రకటన

ధవళేశ్వరం, ఫిబ్రవరి 17— గోదావరి ఆనకట్టలపై విజ్జేశ్వరం, మద్దూరు వద్ద మాత్రమే ట్రాఫిక్‌ను అనుమతిస్తారని పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఉత్తర్వు ఈ నెల 12 వ తేదీ ఉదయం 5 గంటల నుంచి అమలులోకి వస్తుంది. ఆనకట్టలను దాటేటప్పుడు వాహనాల యజమానులు లాక్ ట్రాఫిక్ ఆఫీసు వద్ద మామూలుగా ఫీజు చెల్లించాలి.

పైరెండు ఆనకట్టలపై నుంచి చిన్న కార్లను మాత్రమే అనుమతిస్తారు. లారీలు లోడులోగాని, ఖాళీగా కాని ఆనకట్టలు దాటేందుకు అనుమతించరు.

ధవళేశ్వరం, రాజమండ్రి ఆనకట్టలకు మరమ్మతు పనులు జరుగుతున్నదృష్ట్యా అక్కడి ఆనకట్టలపై ట్రాఫిక్‌ను నిషేధించారు. ప్రభుత్వ వాహనాలు, పి. డబ్ల్యు. డి. పనులు చేస్తున్న ఇతర వాహనాలను ప్రత్యేక పర్మిట్లతో మాత్రం అనుమతిస్తారు.

మద్దూరు, విజ్జేశ్వరం ఆనకట్టలపై రవాణాను ఏ సమయంలోనైనా ఎటువంటి నోటీసు లేకుండా, కారణాలు తెలుపకుండా రద్దు చేసేందుకు పి. డబ్ల్యు. డి. గోదావరి హెడ్ వర్క్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హక్కు రిజర్వు చేసుకుని పున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవాడ

విజయవాడ, ఫిబ్రవరి 17— శ్రీ వై. వి. ఎస్. ఆర్. లక్ష్మీనారాయణ సీనియర్ టికెట్ కలెక్టర్‌గా ప్రమోట్ అయిన సందర్భంగా ఇటీవల సత్యనారాయణపురం రైల్వేస్టేషన్ సిబ్బంది వీడ్కోలు సభను ఏర్పాటుచేసింది.

సభకు శ్రీ రామకోటయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. ఎల్. ఎన్. శాస్త్రి సభలో అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు ఎస్. ఎం. గాలిబ్, గంగిరెడ్డి బాబూరావు, యు. వి. ఎస్. ఎస్. మూర్తి శ్రీ లక్ష్మీనారాయణ గుణగణాలను ప్రశంసించారు. శ్రీ ఎం. డి. రెహ్‌మాన్ వందనసమర్పణ కావించారు.

శ్రీకాళవాణి

బుధవారం, ఫిబ్రవరి 19

విజయవాడ

ఉ॥ 6-05 భక్తిరంజని: దేశభక్తిగీతం, ముకుందమాల, 7-15 లయవిన్యాసం, 7-30 వార్తాన్యాయ్య: పి. పుల్లయ్య, మా॥ 11-45 ఉన్నతపాఠశాలలకు, 12-05 పి విజి కృష్ణశర్మ, 1-20 చిత్రతరంగిణి, 1-30 మహిళా సమాజం, 2-10 కల్పలత, సా॥ 5.33 పి. వి. జి. కృష్ణశర్మ, 6-20 చిత్రతరంగిణి, 6-30 మధువన్, 7-15 పంటసీమలు, 7-45 వార్తాపాహిని, 8-35 ఈ మాసపుపాట, 8-40 వాద్య విరామసంగీతం, 9-30 ఎస్. కళ్యాణరామన్; గాత్రం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7-30 చిత్రసీమ, 7-45 ఫలిత సంగీతం, 8-20 నోరి నాగభూషణం, మా॥12-05 సంగీతసుధ, 12-40 కార్మికులకార్యక్రమం, 1-10 చిత్రసీమ, 1-30 మహిళా సమాజం, సా॥ 6-15 ఇలాకా-ఇ-ఖ్వాబ్, 7-15 ఇల్లువాకిలి, 8-30 మీరుకోరిన పాటలు, 9-15 చిత్రసీమ, 9-30 కర్నాటక సంగీత సభ.

హైదరాబాద్ — బి

ఉ॥ 7-05 కె పార్వతిదేవి, 7-20 తరుణ తరంగిణి, 7-30 పిల్లిగానె, 8-10 హిందుస్థానీ సంగీతం, 8-55 చిత్రసీమ, సా॥ 5-30 కె. ఉషారాణి, 7-20 చిత్రసీమ, 8-35 ప్రాదేశిక సంగీత్.

మద్రాసు — ఎ

ఉ॥ 6-35 భూలమంగళం సిస్టర్స్, 7-45 చిత్రగానం, 8-00 చిదంబరం ఎస్. జయరామన్, 9-15 చిత్రగానం, మా॥ 12-02 ఎన్. రాజ్యలక్ష్మి వయొలిన్, 12-30 మానిలెయిదిగలీ, 2-30 జయలక్ష్మి శేషాద్రి వీణ, 3-00 గోటువాద్యం, సా॥ 6.05 చిత్రగానం, 7-25 వ్యవసాయదారులకు, 9-15 ఇళైనిల్వం.

మద్రాసు — బి

ఉ॥ 7-45 పిత్తుకులి ముదుగదాస్, సా॥ 6-00 పాశ్చాత్య సంగీతం, 8-15 బేగం అఖ్తర్, 9-15 స్పాట్‌లైట్.

"డొనేషన్లు రద్దు చేయాలి"

ఖమ్మం జిల్లా విద్యార్థి పరిషత్ మహాసభ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, ఫిబ్రవరి 17— అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఖమ్మంజిల్లా శాఖ మహాసభలు యిటీవల ఖమ్మంలో వర్తకసంఘం భవనంలో జరిగాయి జిల్లాలోని అన్నితాలూకాలనుంచి విద్యార్థి విద్యార్థినీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు వచ్చి పాల్గొన్నారు. స్థానిక ఆంధ్ర బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అంజని సభను ప్రారంభించారు. శ్రీ వరదా చారి అధ్యక్షతవహించినసభలో డాక్టరు కేశవరావు, అఖిల భారత విద్యార్థి పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ పిర్లా వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రాంత ఉపాధ్యక్షులు శ్రీ వెంకయ్య నాయుడు, ఖమ్మం సిద్ధార్థ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ మురళీ మోహన్ ఈ మహాసభలో ప్రసంగించారు. సమావేశాలలో డొనేషన్లు రద్దుచేయాలని, ఖమ్మంలో పి. జి. సెంటరు ఏర్పాటుచేయాలని మరి పలు తీర్మానాలు ఆమోదించారు.

త్యాగరాజ ఆరాధనోత్సవాలు

స్థానిక కళాధర మండలి ఆధ్వర్యాన యిటీవల ప్రత్యేకముగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగాయి.

మొదటి రోజు శ్రీ షేక్ హసన్ నాదస్వర బృందంతో పుర వీథులలో ఊరేగింపు జరిపారు. తదనంతరం శ్రీ స్వామి వారి ప్రాణప్రతిష్ఠ పూజాదికాలు జరపబడిన తరువాత జరిగిన పంచరత్నబృందగానంలో శ్రీ ఎం. శివప్రసాద్, శ్రీ వేంకటాచార్యులు పాల్గొన్నారు తరువాతజరిగిన నాలుగురోజుల ఉత్సవాలలో శ్రీమాన్ పీఠాంబరాచార్యులు, శ్రీముదుకుట్ల సదాశివశాస్త్రి శ్రీమాన్ ఎన్. నీహెచ్. కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా జడ్జి శ్రీ ఎం. గోపాలాచార్యులగారి అధ్యక్షతన మొదటి రోజు కార్యక్రమాలు జరిగాయి, అఖరు రోజున ఎలక్ట్రిసిటి సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ బి. వి. దీక్షితులు కళాకారులకు పండితులకు సత్కారం చేశారు. శ్రీ ఎన్. సీతారామానుజాచార్యులు గాత్ర కచేరి చేశారు. కళాధర మండలి కార్యదర్శి శ్రీ కె. వి. కృష్ణమూర్తి వందన సమర్పణచేశారు.

బండార్లంక గ్రామంలో దోపిడి

ఎనిమిదివేల ఆస్తి అపహరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, ఫిబ్రవరి 17— ఇక్కడకు సమీపంలోని బండారిలంక గ్రామంలో గత ఎనిమిదవ తేదీ రాత్రి దొంగలు శ్రీ పిచ్చిక వీరరాజు ఇంటికి కన్నంవేసి సుమారు ఎనిమిది వేల రూపాయల విలువగల వెండి బంగారు నగలు, నగదు, వస్త్రాలు అపహరించుకుపోయారు.

విజయవాడ నుంచి పోలీసు డాగిలాలను రప్పించారు, పోలీసు ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. వి. బి. కుమార్, అంబాజీపేట పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె నరసింహారావు ఫహాయంతో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. మ్యూంరెడ్డి అజమాయిషీ కింద కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ కలవగుంట శ్రీరామారావు ప్రథమ వర్ధంతి

బందరు, ఫిబ్రవరి 17— స్థానిక వ్రతిక వ్యవస్థాపకుడు, సంపాదకుడు శ్రీ కలవగుంట శ్రీ రామారావు ప్రథమ వర్ధంతి ఇటీవల ఇక్కడ శ్రీనగర్ భవనంలో జరిగింది. కాశీనాథుని నాగేశ్వరరావు అధ్యక్షతన మల్లికార్జునుడు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ రామారావు స్వీయచరిత్ర గ్రంథాన్ని డాక్టర్ శ్రీ ఎ ఎన్. రావు ఆవిష్కరించారు.

శ్రీ వై. రామకోటి మృతి

అద్దంకిపేట, ఫిబ్రవరి 17— గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా అద్దంకిపేటలో నివసించు శ్రీ వై. రామకోటి గత ఏడున తేదీన మృతిచెందారు.

ఆయనకు భార్య వుంది. శ్రీ రామకోటి లోగడ ప్రజానాట్యమండలిలోను, నాజర్ బుర్రకథ దళంలోను పనిచేశారు.

సినీ కళాకారుల ప్రదర్శనల ద్వారా మూడు లక్షల నిధి

గుంటూరులో వసూలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 17— ప్రపంచ తెలుగుమహాసభల నిర్వహణకు నిధి వసూళ్ళకుగాను గత రాత్రి ఇక్కడి బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో మద్రాసు సినీ ఆర్టిస్టు అసోసియేషన్‌కు చెందిన సుమారు 40 మంది నటీనటులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఈ ప్రదర్శనలకు ప్రారంభోత్సవం చేశారు.

రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ప్రదర్శనకు ముందు టిక్కెట్ల అమ్మకం ద్వారా వసూలు అయిన మూడు లక్షల రూపాయల చెక్కును రెవిన్యూ మంత్రి ద్వారా విద్యాశాఖ మంత్రికి అందజేశారు.

ఎస్. పి. దాసుబ్రహ్మణ్యం పార్టీ కచేరి, నేరేళ్ళ వేణుమాధవ్ మిమిక్రీ, పలు నాటికలు వారు ప్రదర్శించారు.

10 శాతానికి మాత్రమే జయప్రకాశ్ ఉద్యమం విషయం తెలుసు

విజయవాడ ప్రభుత్వ కళాశాల బృందం సర్వేలో వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 17 — స్థానిక ప్రభుత్వ కళాశాలలోని సంఘ సేవాపథకం అధ్వర్యం కింద నూజివీడు సమీపంలోని రెండు గ్రామాలలో ఈ నెల ఎనిమిది, తొమ్మిది తేదీలలో సాంఘిక, ఆర్థిక సర్వే జరిపారు.

ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. హనుమంతరెడ్డి అజమాయిషీకింద ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఆ పరిశీలనలో ఈ కింది విషయాలు వెల్లడైనాయి.

అన్నవరం, అక్కిరెడ్డిగూడెం రెండు గ్రామాలలో 176 కుటుంబాలను సర్వే చేశారు. ఆ కుటుంబాలలో 10 శాతానికి మాత్రం జయప్రకాశ్ ఉద్యమం, నక్సలైట్ ఉద్యమం గురించి తెలుసు. మిగిలిన వారికి వాటిని గురించి ఏమీతెలియదు.

కులాంతర వివాహాలకు 24 కుటుంబాలు మాత్రం సుముఖంగా వున్నాయి. మిగిలిన కుటుంబాలు వ్యతిరేకించాయి.

పిల్లలలో మెడారిటీ పాఠశాలలకు వెళ్ళటం లేదు. తమ పిల్లలను పాఠశాలకు పంపించాలన్న ఆసక్తి తల్లిదండ్రులకు లేదు. నిరుద్యోగమే అందుకు ప్రధాన కారణం. 14 సంవత్సరాలలోపు వయస్సుగల తమ పిల్లలను తల్లిదండ్రులు వివిధ రకాల వ్యవసాయ కార్యక్రమాలకు పంపిస్తారు.

కుటుంబ నియంత్రణ విషయంలో 176 కుటుంబాలలో 62 కుటుంబాలు శస్త్ర చికిత్స చేయించుకోవడం గాని, సుముఖంగా గాని వున్నాయి.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి వున్నప్పటికీ, అధికారులు మంజూరు చేయనందున 12 కుటుంబాలకు మాత్రమే విద్యుత్ సప్లయి సౌకర్యం వున్నది.

విజయవాడ వార్తలు

విజయవాడ, ఫిబ్రవరి 17— స్థానిక శ్రీ కనకదుర్గా కళాసమితి అధ్వర్యాన రోటరీ ఆడిటోరియంలో ఈ నెల 16 వ తేదీన సంగీత సభ జరిగింది, శ్రీ బి ఆర్, రాజగోపాలంగారు, శ్రీదత్తాడిపాండురంగరాజు వాయులీనం, శ్రీ కొట్టాడి సీతారామ్ మృదంగం వాయించారు.

* * *

ఆంధ్ర నాటకకళాసమితి వార్షికోత్సవం యస్. కె పి.వి.వి. హిందూ హైస్కూలులో ఇటీవల జరిగింది. ఆసందర్భంలో 'మేమూ బ్రతుకుతాం'. "డైభరాని" నాటకాలను ప్రదర్శించారు.

ఈ సందర్భంలో శ్రీయుతులు బుక్కపట్టి సత్యయ్య, కొలిగిబల్ల శేషయ్య గోగు శెట్టి మాణిక్యాలరావు, చలువాది సత్యనారాయణ, బుచ్చి రామచంద్రరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ సజ్జాగోటి సూర్యప్రకాశరావు అధ్వర్యాన పలువురికి సన్మానించారు.

ఉత్తమ చిత్రంగా 'తాతమ్మకల'

విజయవాడ ఫ్రెండ్సు అసోసియేషన్ నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 17— విజయవాడ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల సమావేశమై 1974 సంవత్సరంలో విడుదల అయిన తెలుగు చిత్రాలను సమీక్షించి ఈ కింది వారిని ఉత్తములుగా నిర్ణయించారు.

ఉత్తమ చిత్రం : తాతమ్మకల; ఉత్తమ దర్శకుడు : శ్రీ ఎస్. టి. రామారావు (తాతమ్మకల); ఉత్తమ నటుడు: శ్రీ కృష్ణంరాజు (అభిమాన వంతులు); ఉత్తమ నటి: వాణిశ్రీ (కృష్ణవేణి); ఉత్తమ హాస్య నటుడు: రాజబాబు (తాతమ్మకల); ఉత్తమ సంగీత దర్శకుడు: శ్రీ సత్యం; ఉత్తమ రచయిత: శ్రీ గొల్లపూడి (నిప్పులాంటి మనిషి).

తమిళనాడు గవర్నర్ శ్రీ కె.కె షా ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన మాట్లాడుతూ, ట్రేడ్ యూనియన్‌లలో రాజకీయ ఎత్తుగడలు సంబంధాలు పున్నంతకాలం ఒక పరిశ్రమకు ఒకే యూనియన్ ఏర్పాటుచేయాలన్న లక్ష్యం నెరవేరజాలదని పేర్కొన్నట్టు మద్రాసు వార్త.

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

చిలకలూరిపేట మునిసిపాలిటీ

Rc. No. 477-/C2/74

1974-75 సంవత్సరానికి చిలకలూరిపేట మునిసిపల్ స్కూళ్ళకి గుడ్డలుకుట్టుటకుగాను ది. 5-3-75 సాయంత్రం 4.00 గంటలకు ఈ దిగువ సంతకము చేసినవారిచే గాని వారి అనుమతి పొందినవారిచేగాని సీలు వేసిన టెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు ఫారము ఖరీదు రు. 1/- ధరావత్తు రు. 50/- లు చెల్లించి టెండరు దాఖలు చేయవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) బి. శ్రీనాథరావు,
కమీషనరు & స్పెషలు ఆఫీసరు

13 2-75 చిలకలూరిపేట మునిసిపాలిటీ

వేలం నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

Roc: A1, 114/75. ది. 12-2-75

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా-1975-76 సం॥నకు అనగా ది. 1-4-1975 నుండి 31-3-1976 వరకు మునిసిపల్ మార్కెట్లలో జంతు వధలలో ఫీజు వసూలు చేసుకొనే హక్కు-లోటు నేల్లు గుత్తచెరువులలో చేపలు పట్టుకొను హక్కు మునిసిపాలిటీకి చెందిన ప్రదేశములలో చెట్ల పలసాయం కోసుకొనే హక్కు-లక్కు చెరువు గిటు పొణంగి డిపో సాగు చేసుకొనే హక్కు బస్‌స్టాండు మరియు కర్బల్ పైదానములలో గల బడ్డి కొట్లు, ఖాళీ స్థలముల ప్లాట్లు గుత్తకు తీసుకొనే హక్కు- ది. 4-3-1975 తేదీ ఉదయం 9.00 గంటలకు మరియు తరువాత రోజులలో ఏలూరు మునిసిపల్ కమీషనరుగారికి స్పెషల్ ఆఫీసరువారిచే గాని లేక వారి అనుమతిని పొందినవారిచే గాని మునిసిపల్ ఆవరణలో వేలం నోటీసులోని నిబంధనల మేరకు బహిరంగముగా వేలము వేయబడును.

వేలం నోటీసు ప్రతులు తదితర వివరములు పలయినవారు ఆఫీసు పనిచేయు వేళలో రూ. 1/- (ఒక రూపాయి) చెల్లించి పొందవచ్చును.

(సం) సి. కృష్ణస్వామి
కమీషనరు మరియు ప్రత్యేక అధికారి
ది. 12-2-75 మునిసిపలు ఆఫీసు

టెండరు నోటీసు

విజయవాడ రైల్వే గుడ్సు షెడ్డు నుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేరే హౌసింగు కార్పొరేషన్ వారి నందిగామ గిడ్డంగులకు మెస్సర్సు కోరమాండల్ ఫెర్టిలైజర్సు లిమిటెడ్. ఓకాబుట్టణము. మెస్సర్సు మద్రాసు ఫెర్టిలైజర్సు లిమిటెడ్, మద్రాసు మొదలగు ఫెర్టిలైజర్సు కంపెనీల రసాయనపు ఎరువుల హాండ్లింగు మరియు స్ట్రాస్పోరు పనులు నిర్వహించుటకుగాను వేరు హౌస్ మేనేజరు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేరే హౌసింగు కార్పొరేషన్ జగ్గయ్యపేటవారిచే రు. 250-00 ల (రెండు వందల యాభై రూపాయలు మాత్రము) ధరావతుతో నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడ్డాయి. టెండరు ఫారములకు రు. 10-00 (పది రూపాయలు మాత్రము) లు చెల్లించి పనిచేయు సంతకముదారు నుండి ఆఫీసు పనిచేయువేళలలో పొందవచ్చును సదరు టెండరును ది. 1-3-1975 వ తేదీ సాయంకాలము 4.00 గంటల వరకు స్వీకరించి అదేరోజు సాయంకాలము 5.00 గంటలకు హాజరైన టెండరుదార్ల ఎదుట తెరువబడును.

ఏ కారణము తెలుపకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారము మేనేజింగు డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేరే హౌసింగు కార్పొరేషన్, హైదరాబాదు వారికి కలదు

వేరే హౌసు మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేరే హౌసింగు కార్పొరేషన్,
జగ్గయ్యపేట (కృష్ణా జిల్లా).



"ఐదు రోజులలోన ఐశ్వర్యమొందేవు"

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

మొదటి బహుమతి రు. 1,00,000

ప్రతి సీరీసులో అనేక వేల బహుమతులు

మూడవ డ్రా: ఫిబ్రవరి 23, 1975

టికెట్ ఖరీదు రు. 1/-

వినవోయి వినవోయి సిరివేల్పు పిల్పు
కొనవోయి కొనవోయి టికెట్టునేడొకటి

బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ చేయబడినవి.

డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
5-8-55, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్-500001

గవనె అండ్ పాటిల్

మీకోసం సమర్పించు స్వాగతం

ఆర్.సి.సి. పైప్‌లను తయారు చేసేందుకు కావలసిన అన్ని యంత్రాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా

రాబోయే వందవర్ష ప్రణాళికలో నీటి పారుదలకొరకు, గ్రామాలలో మంచి నీటి సరఫరా పథకాలకొరకు మరియు పట్టణాలను తీర్చిదిద్దే పథకాల కొరకు ఎందరో రాష్ట్ర ప్రభుత్వాలవారలు కోట్లకొద్దీ విలువైన సిమెంట్ పైప్‌లను కొంటారు.

మీరు దర్శకీ పద్ధతిలో సిమెంట్ పైప్ ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు గవనె & పాటిల్ వారు మీకు తోడ్పడగలరు.

గవనె అండ్ పాటిల్ వారు మీకు సమకూర్చేవి •

• పూర్తిగా యంత్ర శ్రేణి అంతటినీ :
ఆర్.సి.సి. పైప్‌లను ఐఎస్ఐ ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేసేందుకు కావలసిన స్పాండ్‌వాకింగ్ మెషీన్, మిక్సర్, పైప్ మోల్డ్స్, పైప్ రీ ఇన్‌ఫోర్స్‌మెంట్ మరియు కాలర్‌కేజ్ మెషీన్స్, టెస్టింగ్ మెషీన్స్, స్పిన్నింగ్ ప్లాంట్.

• సాంకేతిక పరిజ్ఞానాన్ని :
కర్మాగారం ప్రారంభించి ఆర్.సి.సి. పైప్‌లను తయారుచేసేందుకు కావలసినది.

• మీ సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడం :
అన్ని హంగులూ గల తమ కర్మాగారంలో సిమెంట్ పైప్‌లను తయారు చేయడంలో తర్ఫీదు.



వివరాలకొరకు సంప్రదించండి :
గవనె అండ్ పాటిల్ ప్రైవేట్ లిమిటెడ్
ఉద్యోగనగర్, సంతోష్‌నగర్ రోడ్,
మీరజ్, మహారాష్ట్ర
ఫోన్ : 233 టెలిగ్రామ్ : 'GAVANPATIL'

TEL Dattaram-GP-1



వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్.వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెలవస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చలు, మేహమచ్చలు, సవామేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్ముపడిశం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివాడు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించు వేళలు: ఉ॥ 8-00 నుండి 12-00. సా॥ 2-00 నుండి 4-00 వరకు
సంప్రదింపునకు ఫీజు - రు. 3-00.

నెల	
17	కడప – ద్వారక లాడ్జి, కలెక్టరాఫీసు ఎదురుగా
18 & 19	హైద్రాబాద్ – తాజ్‌మహాల్ హోటల్, అబిడ్ రోడ్.
20	ఖమ్మం–శేష్‌మహల్ లాడ్జి (మైనార్ కేఫ్)
21	రాజమండ్రి–శాంతినివాస్, మెయిన్ రోడ్
22	తాడేపల్లిగూడెం–శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదురుగా
23	విజయవాడ–మోడరన్ కేఫ్, పామారంగం చౌక్.
24	గుంటూరు–ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	చీరాల – జీవన్ లాడ్జి
26	ఒంగోలు – హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు – శ్రీ కోమల లాడ్జి, జె. జి. వీధి.
28	తిరుపతి – హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ దగ్గర.
1st	చిత్తూరు – ఎం. ఎస్ ఆర్. లాడ్జి.
2 & 3	మద్రాస్ – హోటల్ ఉడ్‌లాండ్స్, రాయపేట

KARTHIKEYA VAIDYASALAI, PALANI-624601, Tamil Nadu.

ఆంధ్రా బ్యాంక్

టి నగరు (మదరాసు) శాఖ
నేటి నుండి
3. త్యాగరాజ రోడ్డు
మదరాసు - 600 017 బిల్డింగులో పనిచేయును.

ఎయిరు కండిషను సౌకర్యముతో ప్రధాన రహదారుల కూడలిలో నుండి మరింత విశాలముగా వున్న యీ భవనమునకు మార్చుటచేత మా ఖాతాదారులకు అత్యధిక సేవ చేయగలమని ఆశిస్తున్నాము.

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు హైదరాబాద్-500001
కె. కె. నారాయణ్
చైర్‌మన్

మీకోసం మా విమాన సర్వీసులన్నీ తిరిగి ప్రారంభింపబడ్డాయి!



యూరోప్

యూరోప్‌కు వారానికి 11 సర్వీసులు

మా '747' విమానాలు మళ్ళీ లండన్‌కు వారానికి 8 సార్లు, ఫ్రాంక్‌ఫర్ట్‌కు 4 సార్లు, రోమ్, పారిస్‌లలో ఒక్కొక్కచోటుకూ 5 సార్లు, జెనీవాకు ఒకసారి పయనిస్తున్నాయి. అంతేకాదు, మా '707' విమానాలు మళ్ళీ వారానికి రెండు సార్లు మాస్కోకు ఒక్కొక్కసారి జెనీవా, లండన్‌లకు పయనిస్తున్నాయి.



న్యూయార్క్

న్యూయార్క్‌కు వారానికి 7 సర్వీసులు

మా '747' విమానాలు రోజుకు ఒకసారి, వారంలో ప్రతిరోజూ, మధ్య ప్రాచ్యదేశాలు మరియు యూరోప్ గుండా పయనిస్తున్నాయి. మా ఎక్స్‌కర్షన్ టికెట్లు ఖరీదుపైన మీరు పయనిస్తుంటే, రాకపోకలకు మీకు ఒకసారి వెళ్ళేందుకయే ఖరీదు కన్న తక్కువే పడుతుంది.



మధ్యప్రాచ్యదేశాలు

మధ్యప్రాచ్య దేశాలకు వారానికి 18 సర్వీసులు

కువైట్, బీరూట్‌లలో ఒక్కొక్క చోటుకు 5 సర్వీసులు, దుబాయ్, బెహరెయిన్‌లలో ఒక్కొక్కచోటుకు 3 సర్వీసులు, అబూధాబి, ధహరాన్, తెహరాన్‌లలో ఒక్కొక్కచోటుకు 2 సర్వీసులు; అంతేగాక ఏథెన్స్, మస్కట్ దోహ, తెయిరోలలో ఒక్కొక్కచోటుకు వారానికి ఒక సర్వీస్ ఉన్నాయి.

అంతేగాకుండా, ప్రతివారం
తూర్పు ఆఫ్రికాకు
3 సర్వీసులు
దక్షిణ పూర్వ ఆశియాకు
10 సర్వీసులు
జపాన్‌కు
6 సర్వీసులు
మోరిషస్‌కు
2 సర్వీసులు
ఆస్ట్రేలియాకు
2 సర్వీసులు

ఎయిర్-ఇండియా

Printed & Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర: శ్రీలక్ష్మీనారాయణ, గుంటూరు నెల్లూరు: కౌముదీ పిక్చర్స్ మద్రాసు (జగపతి బాలన్‌ద్వారా) మైసూరు: సుధా చిత్ర (యస్ యన్.ఎ పి ద్వారా) చిత్తూరు: కృష్ణవేణి పిక్చర్స్, రాయలసీమ: జయలక్ష్మి పిక్చర్స్, మైసూరు: నవయుగ పిక్చర్స్ సిండికేట్, బెంగుళూరు, ఒరిస్సా: శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్, బరంపురం.